సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 04 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 307/ పేజీలు : 8 / వెల : రూ.5/-



హోం మంత్రి సడన్ సర్‌ప్రైజ్..

## దిల్లీలో నివసించడం ఇష్టం ఉండదు..

# ఎందుకంటే?

- కాలుష్య స్థాయిలు పెరగడంతో ఇక్కడికి రావాలంటేనే విసుగు వస్తోంది
- కాలుష్యం కారణంగా ఇన్ఫెక్షన్ సోకుతుండటంతో తనకు హస్తినకు రావాలనిపించడంలేదు..
- దిల్లీలో నివసించడం నాకు ఇష్టం ఉండదు..అక్కడి కాలుష్యంతో నాకు ఇన్ఫెక్షన్ సోకుతోంది
- శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించేమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గం
- భారత్ ప్రస్తుతం రూ. 22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోంది

**ఇది ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ, జీవావరణ శాస్త్రాల కోణం నుంచి సవాల్‌గా మారింది ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చు క్రమంగా అక్కడి గాలిలో నాణ్యత పెరుగుతోంది : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

**దిల్లీ:** దేశ రాజధాని నగరం దిల్లీలో నివసించడం తనకు ఇష్టం ఉండదని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కాలుష్య స్థాయిలు పెరగడంతో ఇక్కడికి రావాలంటేనే విసుగు వస్తోందని తెలిపారు. కాలుష్యం కారణంగా ఇన్ఫెక్షన్ సోకుతుండటంతో తనకు హస్తినకు రావాలనిపించడంలేదని వ్యాఖ్యానించారు. దిల్లీలోని ఓ కార్యక్ర మంలో గడ్కరీ మాట్లాడారు. “దిల్లీలో నివసించడం నాకు ఇష్టం ఉండదు. అక్కడి కాలుష్యంతో నాకు ఇన్ఫెక్షన్ సోకుతోంది. దిల్లీకి వస్తున్న ప్రతిసారీ కాలుష్యం ఎక్కువగా ఉండటంతో వెళ్లాలా? వద్దా అని ఆలోచిస్తుంటా. శిలాజ ఇంధనాల



వినియోగాన్ని తగ్గించమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గం. భారత్ ప్రస్తుతం రూ. 22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోంది. ఇది ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ, జీవావరణ శాస్త్రాల కోణం నుంచి సవాల్‌గా మారింది. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చు” అన్నారు. మరోవైపు, దిల్లీలో గత నెలలో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో పెరగడంతో అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరైన విషయం తెలిసిందే. క్రమంగా అక్కడి గాలిలో నాణ్యత పెరుగుతోంది. మంగళవారం ఉదయం దిల్లీలో గాలి నాణ్యత సూచీ 274గా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# మరో..ముందడుగు..!!

## సుప్రీం కోర్టు, న్యాయమూర్తులకు ధన్యవాదాలు

**రాజ్యాంగం కన్న కలలను సాకారం చేయడానికే సరికొత్త నేరచట్టాలు వచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు.**

- దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు
- స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధ్యయనం చేసి రూపొందించారు..
- చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది
- ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది
- ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు..
- ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి
- వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం
- ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను
- ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నాను
- దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి
- వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది
- హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది
- భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు
- ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది
- దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు

2 లో

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..!

**ఒకేసారి రెండు జాబ్ నోటిఫికేషన్లు జారీ చేసిన ప్రభుత్వం**

**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుత్రుల్లో డాక్టర్ కొలువుల భర్తీకి కూటమి సర్కార్ రెండు నోటిఫికేషన్లు ఒకేసారి జారీ చేసింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 4వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకవచ్చు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుత్రుల్లో భారీగా డాక్టర్ల పోస్టుల భర్తీకి వైద్య ఆరోగ్య శాఖ నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ పోస్టుల భర్తీకి విడివిడిగా రెండు నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ పరిధిలో, ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు 280 సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఖాళీల్లో రెగ్యులర్ ప్రాతిపదికన జరిగే నియామకాలతో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా కలిసి ఉన్నాయి. నోటిఫికేషన్ ప్రకారం, ఎంపికైన వారిని పీహెచ్‌సీలు/ ఇతర వైద్య సంస్థల్లో నియమిస్తారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు డిసెంబర్ 4 నుంచి ప్రారంభమవుతాయి. డిసెంబర్ 13 వరకు దరఖాస్తుకు అవకాశం ఉంటుంది.

**సెకండరీ ఆసుపత్రుల్లో 97 డాక్టర్ పోస్టుల భర్తీకి మరో నోటిఫికేషన్..**

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (ఏపీవీవీపీ) పరిధిలో 97 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్/సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జనరల్) ఖాళీల కోసం మరో నోటిఫికేషన్ జారీ అయింది. వీటిలోనూ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పోస్టులు కలిసి ఉన్నాయి. అర్హతలు, వివరణాత్మక మార్గదర్శకాలు http://apmsrb.ap.gov.in/msrb/, https://hmfw.ap.gov.in, https://cfw.ap.nic.in వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు ఫారం కూడా ఆన్‌లైన్‌లోనే పూర్తి చేయవల్సి ఉంటుంది. ఈ పోస్టులకు కూడా డిసెంబర్ 4 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. డిసెంబర్ 13 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

## ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ..

# కీలక నిర్ణయాలకు ఆమోదం

**పీఎం ఆవాస్ యోజన | గిరిజన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం**

**గత ఐదేళ్లలో నిర్మించని గృహాల రద్దుపై సమావేశంలో నిర్ణయం తీసుకుంది**

- ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు ఆమోదం
- పొట్టి శ్రీరాములు వర్ధంతి (డిసెంబరు 15)ని ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహణకు ఆమోదం
- ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0కు ఆమోదం..
- ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీకి ఆమోదం.. ఏపీ మారిటైమ్ పాలసీకి కేబినెట్ ఆమోదం
- పులివెందుల, ఉద్దానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులను ఆమోదం..
- జేజేఎం వినియోగంలో జాప్యంపై సీఎం అసంతృప్తి..
- మిషన్.. డీపీఆర్ స్థాయి దాటి ముందుకెళ్లట్లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం
- ప్రాజెక్టును రాష్ట్రం సద్వినియోగం చేసుకోవట్లేదని దిల్లీలోనూ ప్రచారం జరుగుతోంది
- బ్యూరోక్రసీ జాప్యంతో పథకం సద్వినియోగం కావడం లేదని సీఎం అసహనం వ్యక్తం
- మిషన్ మోడ్‌లో పనిచేస్తే పథకం అద్భుత ఫలితాలను ఇస్తుంది : లోకేశ్
- పథకాల సక్రమ వినియోగంపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశం
- ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తి అయిన దృష్ట్యా పనితీరుపై నివేదిక ఇవ్వాలి
- మద్యం, ఇసుక, రేషన్ మాఫియాలను అరికట్టాం
- కాకినాడ పోర్టును బలవంతంగా లాక్కున్నారు : ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.గత ఐదేళ్లలో నిర్మించని గృహాల రద్దుపై సమావేశంలో నిర్ణయం తీసుకుంది.సమీకృత పర్యాటక పాలసీ 2024-29, 2024-29 స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

**కేబినెట్ నిర్ణయాలివే..** ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు ఆమోదం.. పొట్టి శ్రీరాములు వర్ధంతి (డిసెంబరు 15)ని ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహణకు ఆమోదం.. ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0కు ఆమోదం.. ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీకి ఆమోదం.. ఏపీ మారిటైమ్ పాలసీకి కేబినెట్ ఆమోదం.. పులివెందుల, ఉద్దానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులను ఆమోదం.

**జేజేఎం వినియోగంలో జాప్యంపై సీఎం అసంతృప్తి..** కేబినెట్



సమావేశంలో పలు అంశాలపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ (జేజేఎం) వినియోగంలో జాప్యంపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. మిషన్.. డీపీఆర్ స్థాయి దాటి ముందుకెళ్లట్లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును రాష్ట్రం సద్వినియోగం చేసుకోవట్లేదని దిల్లీలోనూ ప్రచారం జరుగుతోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. బ్యూరోక్రసీ జాప్యంతో పథకం సద్వినియోగం కావడం లేదని సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఈ పథకం ప్రతి ఒక్కరికీ చేరువయ్యే అతిపెద్ద ప్రాజెక్టు అని.. మిషన్ మోడ్‌లో పనిచేస్తే పథకం అద్భుత ఫలితాలను ఇస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పథకాల సక్రమ వినియోగంపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తి అయిన దృష్ట్యా పనితీరుపై నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఎవరెవరు ఏం చేశారో సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. మద్యం, ఇసుక, రేషన్ మాఫియాలను అరికట్టామని సీఎం అన్నారు. బియ్యం, భూ దురాక్రమణ మాఫియా ప్రభుత్వానికి సవాల్ విసురుతోందని, ఈ మాఫియాలను అరికడతామని సీఎం చంద్రబాబు అన్నారు. కాకినాడ పోర్టులో 41 శాతం వాటాను అరబిందో వాళ్లు లాక్కున్నారని, ఆస్తులు లాక్కోవడం వైకాపా హయాంలో ట్రెండ్‌గా మారిందన్నారు.

సూర్య



# మరో..ముందడుగు..!!

(మొదటిపేజి తరువాయి) న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. "చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నాను. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను



విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ చాంద్ కటారియా పాల్గొన్నారు.

## మ్మెల్యేలు, మంత్రులకు హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్..

**CBNతో అట్టా ఉంటది**

**ఏపీలో ఎమ్మెల్యేలు, మంత్రులకు హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్ జరగనున్నాయి. మంత్రులు సెల్ఫ్ అసెస్మెంట్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. 6నెలల పాలనపై ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వనున్నారు.**

బహుశా మీ అందరికీ కార్పొరేట్ కల్చర్ గురించి తెలిసే ఉంటుంది. MNC కంపెనీల్లో



ఉద్యోగులకు KRA అని ఒకటి ఉంటుంది. అంటే కీ రోల్ అసెస్‌మెంట్. ప్రతీఏటా జీతాల పెంపునకు ముందు ఈ ప్రక్రియ ఉంటుంది. ఏడాదిలో వాళ్లు చేసిందేంటి.. కంపెనీ నిర్దేశించిన పర్ఫార్మెన్స్‌ని రీచ్ అయ్యారా లేదా.. ! వాళ్లకు వాళ్లకు ఓ సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్ట్ ఇవ్వాలి. ఆ రిపోర్ట్‌కి తగ్గట్టు ఫీడ్ బ్యాక్ కూడా ఉంటే.. సదరు ఎంప్లాయ్‌కి గుడ్‌న్యూస్ ఉంటుంది. ఇప్పుడు ఈ మ్యాటర్ ఎందుకంటే.. ఏపీలో చంద్రబాబు, టీమ్‌కి ఇదే అప్లై చెయ్యబోతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఆరునెలల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిందేంటి? సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్ట్ ఎవరికి వాళ్లు ఇవ్వాలి. ఇక ఆ పనితీరు, ప్రభుత్వ పథకాలు, పాలసీలు ప్రజలకు ఎంతమేర ఉపయోగంగా ఉంటాయనేదానిపై ఫీడ్‌బ్యాక్ తీసుకోబోతున్నారు.. ! ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ నెల 12వ తేదీతో 6 నెలలు పూర్తి చేసుకుంటోంది. మరి ఈ కూటమి పాలన పై ప్రజలు హ్యాపీగా ఉన్నారా..? పాలనపై ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉంది..? పథకాలపైన ఎలాంటి చర్చ జరుగుతోంది..? ఎమ్మెల్యేలు, మంత్రుల పని తీరు ఎలా ఉంది?%?ఈ అంశాలపై సీఎం చంద్రబాబు ఫోకస్ చేశారు. ఇందుకోసం ఎమ్మెల్యేలు, మంత్రులకు హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్ పెట్టారు. అంటే ఈ ఆరు నెలల కాలంలో ఎవరు ఏం చేశారు..? ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా మంత్రులు సెల్ఫ్ అసెస్మెంట్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. అంశాల వారిగా మొత్తం వర్క్ షీట్‌ను డిసెంబర్ 12వ తేదీలోపు తన ముందుంచాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో ఈ పరీక్షల్లో పాసయ్యేందుకు, మంచి మార్కులు తెచ్చుకునేందుకు నేతలు కసరత్తులు చేస్తున్నారు. దాని ఆధారంగా 6 నెలల పాలనపై ప్రోగ్రెస్ ఇస్తానని చంద్రబాబు తెలిపారు. కేవలం మంత్రులు, ఎమ్మెల్యే ఇచ్చే వర్క్ షీట్ కాకుండా గ్రౌండ్ రియాల్టీ తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం కొత్త ప్రోగ్రామ్ డిసైడ్ చేశారు.

**ఈ ప్రోగ్రామ్ కాన్సెప్ట్ ఏంటంటే...** ఐవీఆర్ఎస్ విధానం ద్వారా నేరుగా లబ్ధిదారులకే ఫోన్‌కాల్స్ చేసి.. పథకాల అమలు, సేవల్లో నాణ్యత.. తదితర అంశాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేయనుంది. మెయిన్‌గా పింఛన్లు ఇంటి దగ్గరే అందుతున్నాయా? లేదా?.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ పొందటంలో ఇబ్బందులున్నాయా? లాంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఏపీలో అమలు చేస్తున్న పథకాలతో పాటుగా కూటమి ప్రభుత్వం తెచ్చిన ఉచిత ఇసుక విధానం, నూతన మద్యం విధానం సహా ఇతర విధానాలపైనా ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నారు. ఒకవేళ ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తమైతే.. కారణాలపై విశ్లేషించి ఆయా సేవల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నారు. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ కావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.

## హోం మంత్రి సడన్ సర్‌ప్రైజ్..

**ఆమె చేసిన పనికి అవాక్కైన అధికారులు..**

**ఏపీ హోం శాఖ మంత్రి అనిత సోమవారం రాత్రి సడ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. కాన్వాయ్‌లో వెళ్తున్న సమయంలో ఆమె ఒక్కసారిగా కారు ఆపి కిందికి దిగారు. అక్కడే రోడ్డు పక్కన ఉన్న టీ కొట్టు దగ్గరకు వెళ్లారు. అక్కడ చేస్తున్న తందూరి ఛాయ్ విధానాన్ని ఆసక్తిగా గమనించారు. ఆ తర్వాత ఆమె చేసిన పనికి ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఇంతే మంత్రి ఏం చేశారనేగా..**

ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి సడన్ సర్ప్రైజ్ ఇచ్చారు.. వెళ్తూ వెళ్తూ కాన్వాయ్‌ని ఆపి వాహనం దిగారు. అక్కడే రోడ్డుపై ఉన్న చాయ్ దుకాణానికి వెళ్లారు. హోం మంత్రి లాంటి టీ కొట్టుకు రావడంతో అంతా అవ్వక్కయ్యారు. పోలీసు ల హడావుడి పెరిగింది. హోం మంత్రి సెడన్‌గా కాన్వాయ్ ఆపి దిగగానే ఆ షాపు యజమానికి కూడా కాస్త కంగారు పడ్డారు. హోం మంత్రి స్వయంగా రావడంతో అక్కడ ఏదో జరిగి ఉంటుందని కొందరు అనుకుంటూ..






మరికొందరైతే ఆసక్తిగా ఏం జరుగుతుందో అని చూస్తున్నారు.. అక్కడకు వెళ్లిన హోం మంత్రి చేసిన పనికి అంతా ఒకింత షాక్‌కి గురయ్యారు. మంత్రిగారంటే మామూలు విషయం కాదు.. రాష్ట్రమంతా ఓ శాఖకు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.. అది కూడా కీలక హోమ్ శాఖ అయితే.. మరీ బాధ్యతలు పెరుగుతాయి.. రాష్ట్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించే హోంశాఖ అత్యంత కీలకం.. ఆ విధుల్లో ఆమె బిజీ బిజీగా ఉంటారు. అంతేకాదు హోంశాఖకు మంత్రిగా ఉన్న అనిత ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతేకాదు విజయనగరం జిల్లాకు ఆమె ఇన్చార్జ్ మంత్రి కూడా.. దీంతో అటు హోమ్ శాఖ బాధ్యతలు.. ఇటు ఇంచార్జ్ మంత్రిగా విజయనగరం జిల్లాలో పర్యవేక్షణ.. సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పై దృష్టి.. ఇంత బిజీ టైం లోనూ ఆమె కాస్త రిలాక్సేషన్ ఉంటే చాలు అనుకుంటారు మంత్రులు.. హోం మంత్రి గారు అలాగే కాస్త రిలాక్స్ అవడం కాదు సడన్ సర్ప్రైజ్ ఇచ్చారు.. ఎంపిపి కాలనీలో ఉన్న దమ్ టీ స్టాల్ ని విజిట్ చేశారు హోంమంత్రి. ఇక్కడ చాయి చాలా బాగుంటుంది అంట కదా.. అంటూ అటుగా వెళ్లారు. చాయ్ తయారీ విధానాన్ని ఆసక్తిగా తిలకించారు. నిర్వాహకులతో ముచ్చటించారు. కంచు పాత్రలో కొంపటిలా పెట్టి అందులో కాగిన మట్టి కుండలో చాయి వేసి సర్వ్ చేయడం అక్కడ స్పెషలిటీ.. అదే హోం మంత్రి నచ్చేసింది.. టేస్ట్ కూడా బాగుంటుందని ప్రచారం జరగడంతో ఆమె స్వయంగా అక్కడ చాయ్ టేస్ట్ చూసేందుకు వెళ్లారు. అంతేకాదు.. ఆమె స్వయంగా తందూరి టీ ని కాచి అందరి దృష్టిని ఆకర్షించారు. అక్కడ చాయిని టేస్ట్ చూసి వావ్ అన్నారు. ఒక హోం మంత్రి కాన్వాయ్ దిగి సామాన్య మనుషిలా టీ స్టాల్ కు వెళ్లి వాళ్లను పలకరించి టీ ని స్వయంగా కాచి తయారీ విధానాన్ని తెలుసుకొని టీ టేస్ట్ చేసినందుకు ఒకింత అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనుకోని అతిథుల వచ్చినందుకు నిర్వాహకులు మంత్రి గారికి ధన్యవాదాలు చెప్పారు.

## మార్ఫింగ్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా.?

**సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తిగత ఫొటోలను మార్ఫింగ్ చేసిన వేధిస్తోన్న వారి సంఖ్య ఇటీవల ఎక్కువవుతోంది. దీనిని తట్టుకోలేని కొందరు ఆత్మహత్యలు లాంటి తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నారు. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఓ బెస్ట్ ఆప్షన్ ఉందని పోలీసులు చెబుతున్నారు. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం..**

ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లో యువతీ , యువతులు ఫోటోలు దిగి అప్‌లోడ్ చేస్తుంటారు. కొద్ది మంది ఆకతాయిలు ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా మార్చి వేధింపులకు పాల్పడతారు. ఇటీవల ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఫోటోలను వారి కుటుంబ సభ్యులకు పంపి మరీ డబ్బులు పంపాలని బ్లాక్‌మెయిల్ చేసిన ఘటనలు కూడా అనేకం చూశాం. ఒక్కోసారి సోషల్



మీడియాలో సైతం పెట్టి వేధిస్తారు. సున్నితమైన మనస్తత్వం ఉన్న వారు ఇలాంటి చర్యలకు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఇలాంటి ఘటనలు జరిగితే ఆందోళన చెందవద్దని తాము అండగా ఉంటామని విజయవాడ పోలీసులు భరోసా ఇస్తున్నారు. వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్, సైబర్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని విజయవాడ సిపి రాజశేఖర్ బాబు సూచిస్తున్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్‌లోనే మీ సమస్యకు పరిష్కారం చూపే ఓ మార్గాన్ని తెలియజేశారు. మీ ఫోటోలతో అశ్లీల చిత్రాలు రూపొందించి ఎవరైనా మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తుంటే నేరుగా మీరే ఫిర్యాదు చేయవచ్చు. మీ ఫోన్ కి వచ్చిన ఫొటోలను %ꢂꢂꢂ.ꢀꢃꢄꢅ.ꢆꢇꢈ% వెబ్‌సైట్‌కు పంపించాలి. ఇందులోని 9 రకాల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ఫింగర్ ప్రింట్ తరహాలో ఒక కేసు నమోదు అవుతుంది. తర్వాత మీకు వచ్చిన ఫొటోలను అప్‌లోడ్ చేయాలి. ఎవరైనా ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెడితే వెంటనే గుర్తించి తొలగిస్తుంది. ఆ వివరాలను కూడా మీకు వెబ్‌సైట్ ద్వారా తెలియజేస్తుంది. ఈ వెబ్‌సైట్ పూర్తిగా భద్రమైందని పోలీసులు హామీ ఇస్తున్నారు. మీరు అప్‌లోడ్ చేసిన ఫొటోలను డౌన్‌లోడ్ చేయదు. డిజిటల్ ఫింగర్ ప్రింట్ ద్వారా ఒక ప్రత్యేకమైన యాష్‌ను రూపొందిస్తుంది. వేలిముద్రను మనం ఎలాగైతే గుర్తిస్తామో డిజిటల్ ఫింగర్ ప్రింట్ తరహాలో మీ ఫొటోతో రూపొందిన ఈ ప్రత్యేకమైన యాష్, సోషల్ మీడియాల్లో అప్‌లోడ్ అయినా వెంటనే ఫోటోలను గుర్తించి తొలగిస్తుంది. 2015లో రూపొందించిన ఈ వెబ్‌సైట్.. ఇప్పటి వరకు అంతర్జాతీయంగా 2 లక్షల మంది అశ్లీల చిత్రాలను తొలగించి, వారికి వ్యక్తిగత రక్షణ కల్పించిందని పోలీసులు చెబుతున్నారు.

## విద్యార్థితో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు..

**కట్ చేస్తే.. సీన్ సితారయ్యింది..!**

**కూతురు వయసున్న ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయుడికి చెప్పులతో చితకబాది బడిత పూజ చేశారు. అసలు మ్యాటరేంటంటే?**

విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాల్సిన ఓ టీచర్ దారి తప్పాడు. వక్ర బుద్ధితో కూతురు వయసున్న ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయుడిని తమదైన స్టైల్‌లో నడిరోడ్డుపై చెప్పులతో చితకబాది బడిత పూజ చేశారు. పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సింది పోయి



కీచకంగా ప్రవర్తిస్తావా అంటూ వీపు విమానం మోత మోగించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖాధికారి విచారణ చేపట్టగా సంచలన విషయాలు బయటకొచ్చాయి. విద్యార్థులనే కాదు తోటి ఉపాధ్యాయురాళ్లతో కూడా అసభ్యంగా ప్రవర్తిస్తూ కీచకంగా ప్రవర్తించాడని తేలింది. అంతే వెంటనే సస్పెన్షన్ వేటువేస్తున్నట్లు విద్యాశాఖ అధికారి ప్రకటన విడుదల చేశాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు టీచర్‌గా పని చేస్తున్న సత్యనారాయణను విద్యార్థిని తల్లిదండ్రులు చితకబాదారు. అదే పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని రోడ్డు మీద చెప్పులతో బాలిక తల్లిదండ్రులు బడిత పూజ చేశారు. కన్న కూతురు వయస్సున్న ఆడబిడ్డతో వ్యవహరించే తీరు ఇదా అంటూ వీపు విమానం మోత మోగించారు. స్కూలుకు వెళ్లి నిలదీసే సమయంలో గోడ దూకి పారిపోయేందుకు ప్రయత్నించిన సత్యనారాయణను నడిరోడ్డులో దొరక బట్టుకుని ఎడాపెడా చెప్పులతో విద్యార్థిని తల్లిదండ్రులు చెంపలు వాయించారు. ఈ దాడి ఘటన వీడియోలను అక్కడి స్థానికులు తమ సెల్ ఫోన్లలో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో ఈ ఘటన జిల్లా కేంద్రంలో సంచలనంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య వివరాలు సేకరించారు.. తోటి ఉపాధ్యాయులను ఆరా తీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తనతో పాటు పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయురాళ్ల పట్ల కూడా అసభ్యకరంగా ప్రవర్తించే వాడని తేలింది. దీంతో కీచక ఉపాధ్యాయుడైన సత్యనారాయణను సస్పెండ్ చేస్తున్నట్లు డీఈవో యాదయ్య ప్రకటించారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో లోతుగా విచారణ జరుపుతామని.. పోలీసులకు సైతం ఫిర్యాదు చేస్తామని డీఈవో యాదయ్య తెలిపారు.

## 'తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు'..

**పుష్ప2 రిలీజ్ ముంగిట అల్లు అర్జున్ పోస్ట్**

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తోన్న పుష్ప 2 సినిమా మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. బుధవారం (డిసెంబర్ 04) రాత్రి ఈ సినిమా బెనిఫిట్ షోస్ పడనున్నాయి. కాగా తన సినిమా రిలీజ్ కు ముందు తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్ చేశారు అల్లు అర్జున్.**

పుష్ప-2 సినిమా రిలీజ్ ముంగిట తెలంగాణ ప్రభుత్వానికి హీరో అల్లు అర్జున్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ట్వీట్ చేశాడు బన్నీ. 'సినిమా ఇండస్ట్రీకి మీరు ఇస్తున్న సపోర్ట్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. పుష్ప-2 టికెట్స్ పెంచుకునేందుకు జీవో ఇవ్వడం లాంటి మీ ఆలోచనాత్మక నిర్ణయం తెలుగు సినిమా ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది' అని రాసుకొచ్చారు. ఈ ట్వీట్ కు తెలంగాణ సీఎంవో, సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిని ట్యాగ్ చేశారు. కాగా పుష్ప-2 సినిమాకు బెనిఫిట్ షోలతో పాటు టికెట్ల ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులిచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటలకే పడనున్న బెనిఫిట్ షోలకు గరిష్టంగా రూ.800 పెంచుకునేందుకు రేవంత్ సర్కారు పర్మిషన్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ స్క్రీన్స్, మల్టీప్లెక్స్ థియేటర్లలో ప్రస్తుతం ఉన్న టికెట్ కు అదనంగా రూ.800 వరకు పెంచుకోవచ్చు. ఇక అర్ధరాత్రి 1 గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు అదనపు షోలకు కూడా అనుమతించింది. ఇక డిసెంబర్ 5 నుంచి 8 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 9 నుంచి 16 వరకు సింగిల్ స్క్రీన్‌లో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150, డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ స్క్రీన్‌లో రూ.20, మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంచుకోవచ్చని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు అల్లు అర్జున్.

# తిరుమల భక్తులకు గుడ్ న్యూస్..

**ఇక వారికి వీఐపీ దర్శనం.. 5 గ్రాముల బంగారు డాలర్..**

**ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనం టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది.. దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని బోర్డు నిర్ణయం తీసుకుంది.**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం క్షణం పాటు దొరికితే చాలని తపించే భక్తులు ఎంతో మంది ఉన్నారు. . ఇక వీఐపీ బ్రేక్ దర్శనం కావాలంటే సిఫారసు ఉండాల్సిందే. అయితే అలాంటి వీఐపీ బ్రేక్ దర్శనం ఆ స్కీం దాతలకు లక్కీ ఛాన్స్‌గా మారింది. ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకం దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనం మరింత ఈజీ అయ్యింది. టీటీడీ తీసుకున్న నిర్ణయంతో బ్రేక్ దర్శనమే కాదు వసతి, లడ్డు ప్రసాదం, శ్రీవారి బంగారు, వెండి డాలర్లు ఇలా ఎన్నో ఏటా పొందే అవకాశం లభించింది. ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనాల ప్రివిలేజ్ ఇవ్వాలని టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయంతో అమల్లోకి వచ్చింది. ఈ మేరకు టీటీడీ ప్రొసీడింగ్స్ కూడా జారీ చేసింది. 2008లో తిరుమల శ్రీవారి ఆలయాన్ని స్వర్ణమయం చేయాలని టీటీడీ అప్పట్లో సంకల్పించింది. అయితే ఈ అంశం అప్పట్లో వివాదాస్పదం కావడంతో అర్థాంతరంగా ఆగిపోయింది. కొన్ని అనివార్య కారణాలను చూపుతూ టీటీడీ ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకాన్ని నిలిపివేయగా అప్పట్లో ఈ పథకానికి



విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. అయితే ఆ స్కీం ఆగిపోవడం, ప్రస్తుతం అర్చనానంతర దర్శన సేవ లేకపోవడంతో ధర్మకర్తల మండలి ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి చెందిన దాతలకు ప్రత్యామ్నాయంగా వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. దీంతో ఆనంద నిలయం అనంత స్వర్ణమయం దాతలకు సవరించిన ప్రివిలేజస్ అందుబాటులోకి వచ్చాయి. అర్చనానంతర దర్శనానికి బదులుగా గరిష్టంగా 5 మంది కుటుంబ సభ్యులకు ఏడాదిలో 3 రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించనుంది. రూ.2,500/- టారిఫ్‌లో ఏడాదికి 3 రోజులు తిరుమలలో వసతి కల్పించనుంది టీటీడీ.. ఇక ఏడాదికి ఒకసారి 20 చిన్న లడ్డూలు ప్రసాదంగా అందించనుంది. దాతల దర్శన సమయంలో ఏడాదికి ఒకసారి బహుమానంగా ఒక దుపట్టా, ఒక బ్లౌజ్ కూడా బహుమానంగా అందిస్తారు. ఇక దాత మొదటిసారి దర్శనానికి వచ్చిన సమయంలో 5 గ్రాముల బంగారు డాలర్, 50-గ్రాముల వెండి నాణెం బహుమానంగా కూడా టీటీడీ ఇవ్వనుంది. ఏడాదికి ఒకసారి పది మహాప్రసాదం ప్యాకెట్లు ఇవ్వనున్నారు. విరాళం పాస్‌బుక్ జారీ చేసిన తేదీ నుండి 25 ఏళ్ల పాటు చెల్లుబాటులో ఉంటుంది.

# మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చేతివాటం..!

### రక్త పరీక్షలకు బయటికి వెళ్ళవలసిందే..!

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్ :** మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో గతంలో కొన్ని ఆరోపణలు వెలువడిన విషయం అందరికీ తెలిసిందే కానీ బయట నుండి



ఆరోపణలు వచ్చినప్పుడు మాత్రం అధికారులతో విచారణ జరిపించడం తరువాత విచారణ ఏమైందో తెలియని పరిస్థితి అక్కడ నెలకొంటుంది.ఏ విధమైన చర్య తీసుకోకపోవడం వలన అక్కడ ఏర్పడిన సమస్య కొనసాగుతూనే ఉండడంతో రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. నిరుపేద కుటుంబాలకి చెందిన రోగులు వివిధ కారణాలతో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి రావడం అక్కడ ఉచిత వైద్యం అందుతుందని ధైర్యంతో ఉండడం జరుగుతుంది.కానీ వివిధ కారణాల రూపంలో కొంతమంది సిబ్బంది చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.వివిధ కారణాలతో వచ్చిన రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి కొన్ని టెస్టులకు బయటకు పంపించడంతో ఆర్థిక పరిస్థితి అంతగా లేని నిరుపేదలు పలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కానీ రోగులు అష్ట కష్టాలు పడి అక్కడ అధికారులు సిబ్బంది చెప్పిన విధముగానే బయట టెస్ట్ చేయించుకోక తప్పటలేదు కానీ రోగుల పరిస్థితి పట్టించుకునే వారి అయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది ఎలా ఉండగా మరో చేతివాటం కూడా ఆలస్యంగా బయటికి వస్తుంది.అక్కడ గర్భిణీ స్త్రీలు ప్రసంగించిన తర్వాత వారి వద్ద కొంతమంది సిబ్బంది వివిధ కారణాలతో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని రోగులు వాపోతున్నారు.ఇలాంటి ఆరోపణలు గతంలో అనేకం వచ్చాయి కానీ విచారణ జరిగాయి.కానీ చర్యలు తీసుకున్నది మాత్రం లేదని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఇంతే కాకుండా అనేక ఆరోపణలు ఆసుపత్రి నుండి వెలువడ్డాయి. రాజకీయ అండదండలతో కొంతమంది సిబ్బంది ఎలాంటి చర్యలు లేకుండా దర్జాగా వారి పని వారు చేసుకు పోతున్నారని పలువురు తెలుపుతున్నారు.ఎలా ప్రభుత్వాసుపత్రిలో చేతివాటానికి సిబ్బంది పాల్పడితే నిరుపేదల వైద్యం చేయించుకునేది ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న చేతివాటాన్ని అరికట్టాలని బయటకు రక్త పరీక్ష టెస్టుల కు పంపకుండా అన్ని రకాల టెస్టులు అక్కడే జరిగే విధంగా చర్య తీసుకోవాలని వస్తున్న ఆరోపణపై కఠిన చర్య తీసుకుని వారిపై చర్య తీసుకోవాలని మచిలీపట్నం ప్రభుత్వా సుపత్రికి వచ్చిన రోగులు కోరుతున్నారు.దీనిపై ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం...

# ప్రతి కార్యకర్తకు సభ్యత్వ నమోదు చేయించండి

### తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆర్ఆర్ రమేష్

**పామిడి డిసెంబర్0 3 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో



ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం ఆర్ఆర్ రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మన మండలంలో చాలామంది సభ్యత్వ నమోదు చేయించలేదు ఇప్పటికైనా ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త దగ్గరికి వెళ్లి సభ్యత్వ నమోదు చేయించి సభ్యత్ నమోదు చేస్తే ఎంత లాభము ప్రతి ఒక్కరికి తెలియజేస్తే ప్రతి ఒక్కరు సభ్యతనము చేయించుకుంటారు ఎందుకంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రూపాయలకు సభ్యత్వ నమోదు చేసుకుంటే కార్యకర్తకు ఎన్నో ప్రయోజనాల ఉండే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుకే దక్కుతుంది ఎందుకంటే ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వీటితోపాటు నేను తెలుగుదేశం పార్టీ అని చూపించడానికి సభ్యత్వ నమోదు ఉంటే నేను కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నానన్నారు ఏది ఏమైనా ప్రతి ఒక్కరూ ప్రతి కార్యకర్త దగ్గరికి వెళ్లి సభ్యత్వము అందరికీ చేయించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముసలిరెడ్డి ,రాజేష్ నాయక్ రమేష్ నాయక్, పల్లె శ్రీనివాసులు ,మారుతి రెడ్డి, వడ్డే ఆనందు ,ఓబులాపురం వెంకటేష్, దాసు ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**రాయదుర్గం డిసెంబర్ 03 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండలంలోని రంగసముద్రం గ్రామానికి చెందిన కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని ఆత్మహత్య, మృతుడు భార్య నాగమ్మ తెలిపిన వివరాలు మేరకు తన భర్త నాగరాజు మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతుండేవాడని మంగళవారం ఉదయం మద్యం సేవించి భార్య నాగమ్మ భోజనం వేడుకొంది అయితే తిరస్కరించి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు ఈ విషయమై పోలీసులు పూర్తి సమాచారం ఇవ్వాల్సి ఉంది.

# దివ్యాంగుల స్వశక్తి సంఘాలను... బలోపేతం చేయాలి : కర్లపాటి

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్03 సూర్య న్యూస్** దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ నియమ నిబంధనలను మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉందని వాణి



ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. అర్హత కలిగిన దివ్యాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పిల్లలకు పెన్షన్ మంజూరు చేయకపోవడం బాధాకరమని అన్నారు సకలాంగుల దివ్యాంగుల వివాహాలను ప్రోత్సహిస్తూ ఇచ్చే వివాహ ప్రోత్సాహక పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు.మండల పట్టణ సమాఖ్యల ద్వారా వికలాంగుల గ్రూపులను మరింత ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ మేరకు జగ్గయ్యపేట మండల సమాఖ్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి కి విజ్ఞప్తి చేశారు. 2016 వికలాంగుల చట్టానికి అనుబంధంగా 2021లో స్టేట్ పాలసీని రూపొందించినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దివ్యాంగుల సంఘాలను ప్రోత్సహిస్తాం గద్దె రాజ్యలక్ష్మి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రస్తుతం ఉన్న దివ్యాంగుల సంఘాలతో పాటు నూతన సంఘాలను ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని సమాఖ్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకుంటామని కర్లపాటికి హామీ ఇచ్చారు.

### జిల్లా కలెక్టర్ ని మర్యదపూర్వకంగా కలిసిన...

# ఆలూరు నియోజక వర్గ కాంగ్రెస్ ఇంఛార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ

### ఆలూరు నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేత

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్** ఆలూరు నియోజకవర్గం లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కలిసి ఆలూరు సమస్యలపై వినతి పత్రాన్ని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అందజేశారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లో అత్యంత వెనుకబడ్డ నియోజకవర్గం ఆలూరు నియోజకవర్గం అని, ఆరు మండలాలతో కూడిన ఆలూరు నియోజకవర్గం నుండి ప్రతి సంవత్సరం వేలమంది ప్రజలు బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్, బెంగుళూరు పట్టణాలకు వలసలు వెళ్ళాల్సిన దుస్థితి నెలకొందని,భూమి లేని కూలీలే కాకుండా చిన్నకారు రైతులు కూడా వలసలు వెళ్ళే దుస్థితి నియోజకవర్గంలో ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో నుంచి ప్రజలకు ఊరట కలిగించే అవకాశం ఉన్న వేదావతి నదిపై లిఫ్ట్ ద్వారా సాగునీటి పథకం ఏర్పాటు చేసి, వేదావతి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరమన్నారు. గత రెండు మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంత రైతులు, ప్రజలు



ప్రభుత్వాలపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెస్తూనే ఉన్నామని అయినప్పటికీ వేదావతి ప్రాజెక్టు నియోజకవర్గ ప్రజలకు కలగాని మిగిలిందన్నారు. 2024-2025 రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి ఈ బడ్జెట్లో 500 కోట్లు కేటాయించి ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టాలని,హంద్రీనీవా కెనాల్ 155 కి.మీ. ల దగ్గర డ్రాప్ (తూము) ఏర్పాటు చేసి ఎబిసి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు సాగునీరు అందితే చిప్పగిరి, హాలహర్వి మండలాలకు దాదాపు 14,500 ఎకరాలకు సాగునీరు అందడం వల్ల కొంత వరకు వలసలు అరికట్టవచ్చన్నారు.నగరడోణ బాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తయితే 4500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. చిప్పగిరి మండలంలోని నగరడోణ, రామదుర్గం, ఆలూరు, హత్తేబెల్గల్, మరియు హాలహర్వి మండలం అర్థగేరి, మేదేహాల్, మాసనూరు గ్రామాలు రైతులకు 4500 ఎకరాలు ఆయకట్టులోకి రావడం వల్ల రైతులకు మంచి జరుగుతుందన్నారు. కావున యుద్ధ ప్రాతిపదికన నగరడోణ రిజర్వాయర్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చిప్పగిరి గ్రామము నందు ఉన్న మంత్రాలయం రాఘవేంద్ర స్వామివారి శిష్యులు శ్రీ విజయ దాసరి మఠం వెలిసినదని,ఈ మఠమునకు కార్తీకమాసం నందు నాలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. కావున ఎస్సీ కాలనీ నందున లైబ్రరీ నూతన బిల్డింగ్ నుండి విజయ దాసరి మఠం వరకు రోడ్డు సౌకర్యము సరిగా లేనందున భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

# రైతులను ఆదుకోండి-ఏపీ రైతు సంఘం


**రాయదుర్గం డిసెంబర్ 03 సూర్య న్యూస్** సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి పంటలను పరిశీలించారు మంగళవారం బొమ్మనహల్ మండలం సిపిఐ కార్యదర్శి



నాగార్జున మాట్లాడుతూ,20, 25 ఎకరాలు 30 ఎకరాల పంటలను సాగు చేసి లక్షల్లో పెట్టుబడులు పంటలు కోత సమయంలో వర్షానికి మొత్తం పంటలు నెలకొరకడంతో చిన్న వర్క్ వరి కోత మిషన్ను ఒక ఎకరం కోత కోయించాలంటే 3,000 నుంచి మూడున్నర వేల రూపాయల వరకు వహించాల్సింది ఇప్పటికే లక్షలు పెట్టబడును పెట్టి త్రివ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, 2000, మాత్రమే మార్కెట్లో పలకడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు, ఎకరానికి 630 రూపాయలు కట్టించుకోవడం మరి దారుణం గత ప్రభుత్వంలో ప్రతి పంటకు భీమను ప్రభుత్వమే చెలించుకునేది కానీ ఇప్పుడు రైతుల పైన భారం వేయడం ఎంతవరకు సమాజం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామన్నారు, రైతులకు ప్రతి ఎకరానికి 40,000 నుంచి 50 వేల వరకు చెప్పిన నష్టపరిహారాన్ని అందించాలని భారత కమ్యూనిటీ పార్టీ సిపిఐ రైతు సంఘం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈపీఐ పార్టీ బొమ్మనహాళ్ మండలం ఇంచార్జ్ కొట్రస్ ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, రైతులు ఎన్నప్ప బసవరాజు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును కలిసిన ఎమ్మార్పీఎస్ ఓబులేష్

**శింగనమల డిసెంబర్ 03సూర్య న్యూస్** మండల కేంద్రంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును శింగనమల మండల ఎంఆర్పీయఎస్ నాయకుల ఆధ్వర్యంలో సన్మానించడం



జరిగింది. మడకశిర ఎమ్మెల్యే మరియు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజును ఎంఆర్పీయఎస్ జిల్లా కార్యదర్శి మొండి పోగుల ఓబులేష్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయఎస్ శింగనమల మండల టిడిపి నాయకులు పెద్ద నాగమణి, బోయ చిన్న అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**చిలమత్తూరు(రూరల్) డిసెంబర్03 సూర్య న్యూస్** మండల పరిధిలోని కొడికొండ చెక్పోస్ట్ లోని సమర్థనం దివ్యాంగుల సంస్థ లో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి కానీ మనసుకు కాదన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా చేసుకుని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమర్థనం దివ్యాంగుల సంస్థ సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, ట్రైనర్స్, నరసింహమూర్తి, కవిత, ప్లేస్మెంట్ అధికారి ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా భారత ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్

# జయంతి వేడుకలు

**కాకినాడ బ్యూరో జగ్గంపేట డిసెంబర్ 03 సూర్య న్యూస్** భారతదేశ ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు జగ్గంపేట డి ఎన్ టి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు ముఖ్యఅతిథిగా హాజరై బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూల మాలవేసి అంజలి ఘటించి స్కూల్ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరినఅతడు బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగారని మహాత్మాగాంధీ మద్దతుదారునిగా అతడు 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని1946 ఎన్నికల తరువాత ఆయన ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి అని 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షత వహించారు అని 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత అతడు రాగ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత అతడు మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. ఒక రాష్ట్రపతిగా అతడు పక్షపాత ధోరణి లేకుండా ఉన్నత పదవులలో ఉన్నవారు స్వతంత్రంగా వ్యవహరించేందుకుగాను కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు. ఈ పదవి అలంకారప్రాయ మైనదైనప్పటికీ అతడు భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గాను అప్పటి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాలనిచ్చేవాడు. 1957లో అతడు రెండవసారి రాష్ట్రపతిగా ఎన్నికై రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవినలంకరించిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచి ఆధునిక భారతదేశానికి వారిదిగా నిలబడ్డారని కొండబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, ఉపాధ్యాయులు జి సత్యనారాయణ, జీ వెంకటేశ్వరరావు, ఏ ఎం టి ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ శ్రీరామ్ మూర్తి, అలమండ తాతారావు, పడాల చంటిబాబు, పప్పు సాయి తదితరులు పాల్గొన్నారు.

# తాతిరెడ్డి పల్లెలో పులి పిల్ల సంచారం



**పులివెందుల/లింగాల డిసెంబర్03 సూర్య న్యూస్** మండల పరిధిలోని తాతిరెడ్డి, పల్లెలోనీ మడుగు చేనుల వద్ద మంగళవారం ఉదయం పులి పిల్ల సంచరిస్తుందని, పొలం పనులు చేసుకుంటూ ఉన్న, గ్రామస్తులు చూడగా పులి పిల్ల సంచరిస్తున్న దృశ్యాన్ని ఫోను ద్వారా రికార్డ్ చేసి లింగాల మండల ఎమ్మార్వో ఈశ్వరయ్యకు గ్రామస్తులు సమాచార0 ఇవ్వగా వెంటనే స్పందించిన ఎమ్మార్వో, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర రెడ్డి యాదవ్, అటవీ శాఖ అధికారులకు సమాచారం




తెలుపగా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా , వారి సిబ్బందితో కలిసి ఆ ఏరియనీ పరిశీలించి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని రైతులు ఒంటరిగా రాకుండా వెంబడి కుక్కలు గాని చేతిలో కర్ర గాని ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు రెవిన్యూ, మరియు అటవీ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# వాడపల్లి వెంకన్న స్వామి ఆదాయం 3,37,13,952 కోట్లు ఆదాయం

### కార్తీక మాసం భక్తుల కానుకుల వివరాలు వెల్లడించిన డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు









**ఆత్రేయపురం డిశంబర్ 03సూర్య న్యూస్ :**

ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం కోనసీమ తిరుమల తిరుపతి కోట్లకు పడగెత్తుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి కార్తీక మాస ఆదాయాన్ని అధికారులు వివరాలు వెల్లడించారు.గత 2022-23 సంవత్సరం కార్తీక మాసంలో ఆదాయం రూ:1,02,66,805 రాగ ఇప్పుడు ఆదాయం,(గత సంవత్సరం) కంటే 2023-24 కార్తీక మాసంలో ఆదాయం రూ:2,28,83,393 అదనంగా స్వామివారికి భక్తులు సమర్పించుకున్నారని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తెలిపారు. మంగళవారం వివరాలు వెల్లడిస్తూ 11 నెల 2 తారీకు నుండి01-12 నెల వరకు 3 కోట్ల 37 లక్షల 13,952, భక్తులు కానుకలు ప్రసాదాల ద్వారా స్వామివారికి చెల్లించుకున్నారని తెలిపారు.సేవలు వల్ల ఆదాయం .5,75,977, లక్షలు,ప్రత్యేక దర్శనం వల్ల ఆదాయం .60,59,000 లక్షలు,విశిష్ఠ దర్శనం వల్ల ఆదాయం .80,86,800 లక్షలు,వేదాశీర్వచనం వల్ల ఆదాయం .47,54,160 లక్షలు,అన్నప్రసాద విరాళములు ద్వారా ఆదాయం, 56,88,852,లడ్డు విక్రయం .61,24,230, లక్షలు ఇతర విరాళాల ఆదాయం .1,38,832 లక్షలు ఆన్లైన్ ద్వారా ఆదాయం .22,86,101 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారి డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

సూర్య

బుధవారం 04 డిసెంబర్, 2024

## నిషేధాజ్ఞలు ఉన్నా నిలువరించలేని

# ప్రభుత్వ యంత్రాంగం..!

**నిషేధ ఆజ్ఞలను గాలికి వదిలేస్తున్న వైనం..!**

**వార్తా సేకరణకై వెళుతున్న పాత్రికేయులపై దౌర్జన్యాలు..!**

**రాజకీయ నాయకుల పేర్లతో అక్రమ రవాణా..!**

**హైదరాబాద్ కేంద్రంగా కోడి వ్యర్థాలను రవాణా చేస్తున్న అక్రమ రవాణా దారులు**

**ఏలూరు/పెదపాడు డిసెంబర్ 03 సూర్య న్యూస్:** కోళ్ల వ్యర్థాలను చేపలకు వేసి పెంచరాదంటూ ప్రభుత్వం నిషేధాజ్ఞలను జారీ చేసినా, ఈ నిషేధ ఆజ్ఞలు అక్రమ రవాణాదారులకు కాసుల పంటగా వెలుగొందుతోంది. హైదరాబాద్ కేంద్రంగా ఈ అక్రమ కోళ్ల వ్యర్థాల రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా ప్రకాశిస్తోంది. ఈ కోళ్ల వ్యర్థాలను చేపల చెరువులకు వేయడం వల్ల జల కాలుష్యం, వాయు కాలుష్యం, పెరగడంతోపాటు, ప్రజా జీవితంలో అనేక అనారోగ్య రుగ్మతలకు దారి తీస్తుందని మత్స్యశాఖ, ఆరోగ్య శాఖలు హెచ్చరించడంతో కోళ్ల వ్యర్థాలను చేపలకు ఆహారంగా వేసేందుకు ప్రభుత్వం నిషేధాజ్ఞలను జారీ చేసింది. నిషేధాజ్ఞలు అమలులో ఉన్నా రాజకీయ నాయకుల అండదండలతో ఈ అక్రమ రవాణా, రవాణా దారులకు ఒక వరంగా మారింది. ముఖ్యంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఈ అక్రమ రవాణాకు పెదపాడు మండలం, భీమడోలు మండలం, నిడమర్రు మండలం, ఉంగుటూరు మండలాల్లోని కొల్లేరు సమీప ప్రాంతాల్లోని చెరువుల రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందచ్చని గ్రహించిన రైతాంగం కోళ్ల వ్యర్థాలతో సాగుకు ఉపక్రమించారు. దీన్ని వ్యాపారంగా మలుసుకున్న అక్రమ రవాణా దారులు తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల నుండి కోళ్ల వ్యర్థాలను తరలిస్తూ రైతుల చెరువు వద్దకు చేర్చి అధిక లాభాలు పొందుతున్నారు. ఈ అక్రమ రవాణాను అరికట్టేందుకు మత్స్యశాఖ అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమనే చెప్పవచ్చు. జిల్లాలోని పోలీసు యంత్రాంగం ఈ అక్రమ రవాణా దారులపై, రైతులపై అనేకసార్లు దాడులు నిర్వహించి, రెవెన్యూ అధికారుల ద్వారా కోర్టులో కేసులు పెట్టి అపరాధ రుసుములు విధించినా ఈ అక్రమ రవాణా నిలువరించడంలో పూర్తిస్థాయిలో విజయవంతం కాలేకపోయారు. అక్రమ రవాణా దారులంతా ఒక సిండికేటుగా తయారై రవాణాకు ఉపయోగించే లారీ బయలుదేరిన దగ్గర నుండి చెరువు వద్దకు చేర్చి కోళ్ల వ్యర్థాలను విక్రయించే వరకు దారి పొడవునా గస్తీ తిరుగుతూ ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతూ అవసరమైతే కొన్ని గంటలపాటు లారీలను జనావాసాలకు దూరంగా పెట్టి ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు కప్పి రవాణా చేస్తూ వస్తున్నారు. ఈ అక్రమ రవాణాను నిలువరించేందుకు పెదపాడు ఎస్సై, సి ఐ లు అహర్నిశలు తమ దాడులను అత్యంత చాకచక్యంగా నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన కొంతమంది పాత్రికేయులు వార్తా సేకరణకై వెళ్లిన వారిపై, అక్రమ రవాణా దారులు దౌర్జన్యాలకు దిగుతూ, పాత్రికేయులను బెదిరిస్తూ రాజకీయ నాయకుల అండదండలతో మూడు పూవులు ఆరు కాయలుగా వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల కాలంలో గ్రామ కట్టుబాట్ల ప్రకారం భీమడోలు మండలంలోని కొన్ని గ్రామాలు ఈ కోళ్ల వ్యర్థాలను నిషేధించినా, దెందులూరు నియోజకవర్గానికి చెందిన పెదపాడు మండలంలోని అనేక గ్రామాల్లోని చేపల చెరువులకు అక్రమ రవాణా దారులు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయంటూ ఈ రవాణాను చేస్తూ అక్రమార్జనతో విలసిల్లుతున్నారు. గత నాలుగు రోజులుగా ఈ రవాణాపై వార్తా సేకరణకై వెళ్లిన విలేకరులపై దౌర్జన్యాలు చేస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో రక్షకభటులకు ఈ సమాచారాన్ని చేరవేద్దామని పాత్రికేయులు ఎంత ప్రయత్నించినా వారి నుండి సమాధానం రావడంలేదని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలంటూ పాత్రికేయులు వాపోతున్నారు. ఇటీవల పోలీసు యంత్రాంగం ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి అహర్నిశలు ప్రయత్నిస్తున్న పూర్తిస్థాయిలో నిలువరించలేకపోతున్నారు. ఈ రవాణా ను అరికట్టడం వల్ల వాయు, జల కాలుష్యాలను అరికట్టడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడిన వారలవుతారంటూ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం నిలువరిస్తుందో లేదో వేచి చూడాల్సిందే...







## పాము కాటు గురైన బాలుడు మనోజ్

**గిద్దలూరు ప్రభుత్వ వైద్యాశాలలో చికిత్స పొందుతూ మృతి**



**గిద్దలూరు డిసెంబర్ 03సూర్య న్యూస్** మండల పరిధిలో ని బురుజు పల్లి గ్రామంలో రాత్రి సుమారు రెండు గంటల సమయంలో తురక.మనోజ్ అనే బాలుడు పాముకాటుకు గురయ్యాడు.మనోజ్ 3వ తరగతి చదువుకుంటున్నాడు.ఇల్లు రేకుల షెడ్డు కావడంతో పైరేకుల్లో నుంచి మంచంపై నిద్రిస్తున్న బాలుడిపై పడి కాటు వేసిందని తెలిపిన తల్లి,అమ్మమ్మ హుటాహుటిన గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాత్రి సుమారు మూడు గంటలకు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

### విద్యుత్ షాక్ తగిలి మరణించిన వెంకటేష్ మృతదేహానికి

## నివాళులర్పించిన మండల ఇన్చార్జి ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ

**పామిడి డిసెంబర్ 03 సూర్య న్యూస్** పట్టణంలో సంత మార్కెట్ నందు నివాసముంటున్నటువంటి బోయ వెంకటేష్ విద్యుత్ షాక్ తగిలి మరణించిన విషయం



తెలిసినదే విషయం తెలుసుకున్న టువంటి పామిడి మండల ఇన్చార్జి గుమ్మలూరు ఈశ్వర్ గుత్తి ఇన్చార్జ్ నారాయణ వెంకటేష్ మృతి ఎలా జరిగిందని ఆరా తీసి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడితే మీ కుటుంబానికి ఎల్లప్పుడూ గుమ్మనురు కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు.

# ఎమ్మెల్యే విరుపాక్షి సాగునీటి సంఘాల ఎన్నికలపై గురి...!

**ఏబిసి రైతులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ....రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది**

**రైతులకు అండగా వైఎస్ఆర్సిపి పోరాడుతుంది ...ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్** సాగునీటి ఎన్నికలపై పలు గ్రామాల రైతులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు దృష్టి సాధించాలని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సాగునీటి సంఘాల ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో ఉన్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో అన్నిచోట్ల వైఎస్ఆర్సిపి అభ్యర్థులు పోటీలో పోటీలో ఉంటారన్నారు. గతంలో వైస్.జగన్మోహన్ రెడ్డి సాగునీటి రంగానికి పెద్ద పీట వేశారని, ఆలూరు నియోజకవర్గంలో వేదవతి, నగరదోన ప్రాజెక్టులు యొక్క పనులను మొదలు పెట్టారని, నగరడోన రిజర్వాయర్ పనులు 60 పనులు పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం సాగునీటి పై దృష్టి సారించలేదన్నారు. వేదవతి కి, తుంగభద్ర, నగరదోన రిజర్వాయర్ ప్రాజెక్టుల పై బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయించలేదని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కోసం పనిచేస్తాం రైతు సమస్యలను పరిష్కారం చేస్తాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందరూ కలిసిమెలిసి ఐకమత్యంతో రైతులకు ఉపయోగపడే సరైన నీటి సంఘం నాయకుడిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైసిపి



మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిసి ప్రెసిడెంట్ కచ్చితంగా కైవసం చేసుకోవాలన్నారు. నీటి సంఘం ఎన్నికల విషయంలో ఎవరు అజాగ్రత్తగా ఉండకూడదని, రైతుల కోసం, రైతులకు పంట సాగునీరు అందించడం కోసం ప్రతి నిమిషం పనిచేస్తున్నట్లు తెలిపారు.ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా పనిచేస్తామని రైతులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చిప్పగిరి మండలం కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య , హాలహర్వి వైస్ ఎంపీపీ నాగేష్ ,చిప్పగిరి మాజీ ఎంపీటీసీ




మల్లికార్జున, మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఏరూరు కోనంకి మోహన్, సీనియర్ నాయకులు ఏరూరు మహేష్, బెల్డోన ఓబులేషు,కామినేహాల్ సర్పంచ్ జనార్దన్ నాయుడు, చింతకుంట సర్పంచ్ సద్దాం హుస్సేన్,పల్లి రామాంజని, శ్రీనివాసులు, గోవర్ధన, రవి, కొక్కరచేడు నాగేష్, భాస్కర్, నారాయణ, రామదుర్గం రామాంజనేయులు, కృష్ణ, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు బి.వి.ఆర్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జీడీపీ ఆయకట్టు రైతులకు...

# సాగునీరు విడుదల


**గోనెగండ్ల డిసెంబర్ 03 సూర్య న్యూస్** జీడీపీ ఆయకట్టు రైతులకు సాగునీరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి విడుదల చేశారు.మంగళవారం గోనెగండ్ల మండల పరిధిలోని గాజుల దిన్నె ప్రాజెక్టు,వేముగోడు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయకట్టు రైతులకు సాగునీరు కుడికాలువ నుంచి 25 క్యూసెక్కులు,ఎడమ కాలువ నుంచి 30 క్యూసెక్కు లు నీటిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేముగోడు గ్రామం లో జలజీవన్ పథకం కింద 27లక్షలతో ఓ హెచ్ ఆర్ ట్యాంక్, పైపులైన్, ఉచిత నీటి కొళ్లాయి మంజూరు చేశామని తెలిపారు.అలాగే గ్రామంలో వీధీ,వీధీ, తిరిగి సమస్యలు ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొందర లో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, హౌసింగ్ ఇళ్లు, అన్ లైన్ ఒపెన్ అవుతుంది, అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో మణి మంజరి,సీఐ గంగాధర్,జీడీపీ డీఈ విజయ్ కుమార్, జీడీపీ ముహమ్మద్ అలీ,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి,పీ ఆర్ డీ ఈ చంద్రశేఖర్,పీ ఆర్ ఏఈ శంకర్,ఏఓ హేమలత, విద్యుత్ ఏఈ సుధాకర్ , వెలుగు సీసీ మౌలాలి, పలు శాఖల అధికారులు,టీడీపీ నాయకులు నజీర్ సాహెబ్, తిరుపతయ్య,వేముగోడు సత్యం స్వామి, షేక్ షావలి, అక్బర్, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు,గంజిహళ్లి రంగారెడ్డి,పెద్ద లక్ష్మన్న,రమణ, రంగస్వామి నాయుడు, సందీప్ నాయుడు, గ్రామ పెద్దలు, ప్రజలు, రైతులు తదితరులు, పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీవారి పాదుకల ఊరేగింపు

**తిరుపతి డిసెంబర్ 03సూర్య న్యూస్** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం సాయంత్రం గరుడసేవను పురస్కరించుకుని ఉదయం శ్రీవారి స్వర్ణపాదుకల ఊరేగింపు వైభవంగా జరిగింది.తిరుమల శ్రీవారి ఆలయం నుండి స్వామివారి స్వర్ణపాదుకలను మొదట తిరుచానూరులోని పసుపుమండపం వద్దకు తీసుకు వచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. అమ్మవారి గరుడసేవ రోజున శ్రీవారి స్వర్ణ పాదుకలు తీసుకురావడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. గరుడసేవ రోజున తిరుమలలో స్వామివారు తనకు అత్యంతప్రీతిపాత్రమైన గరుత్మంతునిపై విహరిస్తారు. అదే గరుడసేవ తిరుచానూరులో అమ్మవారికి జరుగుతున్నపుడు శ్రీవారు తనకు గుర్తుగా పాదుకలను పంపుతున్నాడని పురాణాల ఐతిహ్యం ఈ కార్యక్రమంలో జేఈఓ శ్రీ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, ఇతర ఉన్నతాధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### భవితలోనే విభిన్న ప్రతిభ వంతుల

# భవిష్యత్తు :-సీఐ గంగాధర్

**విద్యార్థులకు టిఫిన్ బాక్స్ లను పంపిణీ చేసిన వ్యాపారి ప్రసాద్ శెట్టి**

**ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభ వంతుల దినోత్సవం**



**గోనెగండ్ల డిసెంబర్ 03 సూర్య న్యూస్** గోనెగండ్ల భవిత పాఠశాలలో మంగళవారం రోజు అంతర్జాతీయ విభిన్న ప్రతిభ వంతుల దినోత్సవాన్ని సహిత విద్యా ఉపాధ్యాయురాలు అనురాధ, నారాయణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముఖ్య అతిథులుగా గోనెగండ్ల మండల సిఐ గంగాధర్ మండల విద్యా అధికారి నీలకంఠ పాల్గొన్నారు, భవిత పాఠశాలలో ఉన్నా 30 మంది విద్యార్థులకు వ్యాపారి ప్రసాద్ శెట్టి టిఫిన్ క్యారి బాక్స్ లను అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయించి కార్యక్రమానికి హాజరైన అధికారులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ, మండల విద్యా అధికారి, మాట్లాడుతూ భవిత అనే పాఠశాలలోనే విద్యార్థుల భవిష్యత్తు దాగి ఉందని వారికి భవిత కేంద్రాల్లో విద్యను అందించే బాధ్యత తల్లి తండ్రులు తీసుకోవాలన్నారు, విభిన్న ప్రతిభ వంతుల కోసం ప్రభుత్వం అందించే పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారు అన్ని రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరిమళ శిరోమణి, బాబు, సోషల్ వర్కర్ గానిగ బాషా, కేర్ గివర్ ఖాజాబి, సిఆర్పీ పుల్లన్న, రవి కుమార్,విజయరాణి,కవిత, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కారుణ్య నియామకాల్లో జాప్యం

# కుటుంబ పోషణ భారం

**జి సి సి ఛైర్మన్ కు వినతి**

**పాడేరు డిసెంబర్ 03సూర్య న్యూస్:** కారుణ్య నియామకాల్లో అధికార్లు జాప్యం చేస్తుండడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని చింతపల్లి మండలానికి చెందిన లలితకుమారి మంగళవారం పాడేరులో జి సి సి ఛైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాన్ని



అందజేశారు.ఆమె మాట్లాడుతూ మాది చింతపల్లి మండలమనినా భర్త ఈశ్వరరావు (ఎస్జీటీ) ఉపాధ్యాయుడిగా పని చేస్తూ మరణించడం తో పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తు,నాకు కారుణ్య నియామకాలు ద్వారా అధికారులతో మాట్లాడి ఉద్యోగం ఇప్పించాలని విన్నవించుకుంది. కాగా ఈ సందర్భంగా జీసీసీ ఛైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ వారితో మాట్లాడుతూ... సంబంధిత అధికారులతో మాట్లాడి కరుణ్య నియామకం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానాని వారికి హామీ ఇచ్చారు.

# పదవులేము కావాలంట పార్టీ సభ్యత్వం వద్దంట..!

**పామిడి డిసెంబర్ 03 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్న కొంతమంది పార్టీ నాయకులు పదవులు ఏమో కావాలి కానీ పార్టీ సభ్యత్వాలు చేయమంటే మాకేం సంబంధం అన్నట్టు వ్యవహరించడంపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూ రు జయరాం కనివిని ఎరుగని రీతిలో ఎమ్మెల్యేగా గెలిస్తే పామిడి పట్టణానికి చెందిన కొంతమంది నాయకులు మాత్రం మేము పార్టీ స్థాపించినప్పటినున్నాము కానీ మాకు సభ్యత్వాలు చేయాలంటే మాకు పార్టీ నుంచి ఏ మాత్రం ఆదాయం లేదని చెప్పడం చాలా విద్యురంగా ఉందని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే అయిన తర్వాత మధ్యతరగతి కుటుంబాలకు మంచి జరుగుతుంటే దీన్ని ఓర్చుకోలేని కొంతమంది నాయకులు మాకు పార్టీలో తగిలి గుర్తింపు లేదు మేము సభ్యత్వాలు చేయమని ఒక మార్గం చెప్పడంపై చాలా విడ్డూరంగా ఉంది ఇప్పటికైనా గుమ్మనూరు జయరాం పార్టీ కోసం కష్టపడిన వారికే తగిన గుర్తింపు ఇచ్చి కొంతమంది సభ్యత్వం చేయలేని వారిని గుర్తించి పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యత ఇచ్చి కష్టపడిన వారిపై చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## అధికారులతో రివ్యూ పెట్టే అర్హత
# గిడ్డి ఈశ్వరి కీ లేదు

**వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ**

**మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు**

**పాడేరు డిసెంబర్ 03 సూర్య న్యూస్** జిల్లా కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశిస్తూ





వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీదరి. రాంబాబులు మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఏ అధికారం ఉందని అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహిస్తున్నారని , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టి ఎమ్మెల్యే గా గెలిచి నీ సొంత సౌలభ్యం కోసం డబ్బుకి అమ్ముడు పోయావని ,రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా పోటీ చేస్తే నియోజక వర్గం ప్రజలు నీకు ఛీ కొట్టారని , అయిన సిగ్గు లేకుండా అధికారులకు వెంటపెట్టుకుని రివ్యూ మీటింగ్ లు పెడుతున్నావని ,నీకు ఏ అధికారం ఉందని అధికారులతో మండల కేంద్రాలకు వెళ్లి రివ్యూ పెడుతున్నవని నిలదీశారు. నువ్వు కేవలం టీడీపీ పార్టీ ఇన్చార్జి వే తప్ప ప్రభుత్వానికి కాదని ,ప్రోటోకాల్ కూడా నీకు తెలియదా..? అని నిలదీశారు. అధికారుల రాజ్యాంగ హక్కుల్ని భంగం కలిగిస్తున్నావని, రాజ్యాంగబద్ధమైన ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక మండల ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నారని, అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకు రివ్యూ సమావేశం నిర్వహించినప్పుడు ప్రోటోకాల్ పాటించాలి, అంతేకాని ఏ అధికారం లేని గిడ్డి ఈశ్వరి ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానం పలికి సమావేశం నిర్వహిస్తే మాత్రం ఊరుకోనేదిలేదని, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తమని ,ఇలా వ్యవహరించిన అధికారుల తీరుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, మాజీ ఏ ఎం సి చైర్మన్ కె. సూరిబాబు, మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ లకే రామ సత్యవతి, ఎంపీటీసీలు లకే రామ క్రిష్ణ పాత్రుడు, కుంతూరు నరసింహ మూర్తి, డి సన్యాసిరావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు వనుగు బసవన్న దొర, సర్పంచులు గబ్బాడ చిట్టి బాబు, గొల్లోరి నీలకంఠం, ఎస్. లక్ష్మణరావు, మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, పాంగీ నాగరాజు, దశమూర్తి, సూపర్ సర్పంచ్ లు ఈశ్వరరావు, రవి, నరేష్, సూపర్ ఎంపీటీసీ ముదిలి సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు బూర మహేష్, పలాసి రామారావు,గబ్బడ రాజారావు, రాజేష్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు డి పి రాంబాబు,కూడా సుబ్రమణ్యం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హొళగుంద - చిన్నహ్యాట రహదారికి
# గ్రావెల్తో మరమ్మతులు

**హొళగుంద డిసెంబర్ 03 సూర్య న్యూస్:** మండలంలోని చిన్నహేట నుండి హొలగుంద వరకు ఉన్న గుంతల మయమైన రహదారికి చిన్నహేట ఎంపీటీసీ శివన్న గ్రావెల్ను వేసి



రోలర్ తో రహదారికి మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ హొలగుంద నుండి ఆధోనికి వెళ్లాలన్న, ప్రయాణికులు ఎక్కువ శాతం ఆ రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించటంతో వారంతా చిన్నహేట ఎల్లార్తి కురుకుంద మీదుగా ఆదోనికి వెళ్తున్నారని అయితే ఈ రహదారి కూడా హొళగుంద నుండి చిన్నహ్యాట వరకు కాస్త రహదారి సరిగా లేకపోవడంతో ప్రయాణికులు అక్కడిదాకా వాహనాలపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండటంతో ప్రయాణికుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎంపీటీసీ శివన్న గ్రావెల్తో తాత్కాలిక మరమ్మత్తులను వేయించారు. దీంతో ప్రయాణికులకు కాస్త ఊరట నిచ్చినట్టు ఉంటుందని వారంతా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మునుముందు ఈ రోడ్డు కు శాశ్వత మరమ్మత్తులలో భాగంగా తారు రోడ్డు కూడా వేయాలని ప్రయాణికులు ప్రభుత్వానికి కోరుతున్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం


**రాయదుర్గం డిసెంబర్0 3సూర్య న్యూస్** గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేశారు, మంగళవారం రాయదుర్గం మండలంలోని కొండాపురం, వేపరాల,



రైతు సేవ కేంద్రాల పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు రబీలో సాగుచేసిన పంటలకు సంబంధించిన పంటల భీమకు సంబంధించి ప్రీమియమును రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు చెల్లించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వహించారు, గ్రామాల్లోని మొక్కజొన్న కంది పంట పొలాలను సందర్శించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సహాయ సరి కల్చర్ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని డయాగ్నస్టిక్ సెంటర్ పై చర్యలు

**జగ్గయ్యపేట డిసెంబర్ 03 సూర్యన్యూస్** నిబంధనలు పాటించని పట్టణంలోని డాక్టర్స్ రోడ్డులో ఉన్న స్వాతి దయా గ్నస్టిక్ సెంటర్ కు జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారిణి



రూ.25 వేల రూపాయలు జరిమానా విధించారు.వత్సవాయి మండలం మంగోల్లు గ్రామానికి చెందిన సమాచార హక్కు చట్టం కార్యకర్త నూకతోటి వెంకటేశ్వర్లు నవంబర్ 18న గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు దయాగ్నస్టిక్ సెంటర్ వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. అదే నెల 26న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగ్గయ్యపేటకు వచ్చి దయాగ్నస్టిక్ సెంటర్ ను తనిఖీ చేశారు. సెంటర్ పై ఫిర్యాదారుడు చేసిన లోపాలను గుర్తించి 27న షోకాజ్ నోటీస్ జారీ చేశారు, 28న సెంటర్ యాజమాన్యం తొలి తప్పిదముగా భావించాలని, లోపాలు సరే దిద్దుకునేందుకు అవకాశం ఇవ్వాలని విచారణ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్ ను అభ్యర్థించారు. ఆయన సూచనల మేరకు నిబంధనలో పాటించినందున తొలి తప్పుగా భావించి 25 వేల రూపాయలు జరిమానాని విధించారు.లోపాలను సరిచేసుకుని,నిబంధనలు పాటించాలని అధికారులు ఇచ్చిన ఉత్తర్వులలో పేర్కొన్నారు. మంగళవారం సామాజిక కార్యకర్త వెంకటేశ్వర్లు మీడియాకు ఈ విష యాన్ని తెలియజేస్తూ విచారణను జిల్లా అధికారులు అత్యంత గోప్యంగా నిర్వహించారని, గుర్తించిన లోపాలను సరిదిద్దుకునేందుకు నిర్దిష్ట కాలపరిమితిని విధించక పోవడం బాధాకరమని అన్నారు.

# స్టెల్లా ఎల్ నౌకలోనివి పిడిఎస్ బియ్యం తనిఖీకి ఐదు కమిటీలు ఏర్పాటు

## నౌక పోర్ట్ ఆధీనంలోనే ఉన్నది కలెక్టర్ షాన్ మోహన్

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్** కాకినాడ పోర్టులోని సముద్రంలో ఉన్న స్టెల్లా ఎల్ నౌకలో ఎగుమతి అవుతున్న బియ్యం పిడిఎస్ నకు చెందినవని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి నిర్ధారించారు. గత నెల 27వ తేదీన కాకినాడ యాంకరేజి పోర్టులో తనిఖీ చేసిన స్టెల్లా ఎల్ నౌకలో పిడిఎస్ బియ్యం గుర్తించిన నేపధ్యంలో నౌకలో ఎగుమతి చేసిన మొత్తం బియ్యాన్ని సమగ్రంగా తనిఖీ చేసేందుకు ఐదు ప్రభుత్వ శాఖల అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేసామని జిల్లా కలక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కలెక్టరేట్ లోని తన ఛాంబరులో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపు రీసైక్లింగ్ నిరోధానికి చేపట్టిన కార్యాచరణలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 27న తాను కాకినాడ ఆర్డిఓ తో కలిసి కాకినాడ యాంకరేజి పోర్టులో స్టెల్లా ఎల్ నౌకలో జరిపిన తనిఖీలో పిడిఎస్ బియ్యాన్ని గుర్తించామన్నారు. ఈ బియ్యం గతంలో సీజ్ చేసి బ్యాంకు గ్యారంటీపై రిలీజ్ చేసిన బియ్యమా లేక పిడిఎస్ నుండి తరలించిన బియ్యమా నిర్ధారణకు వెరిఫికేషన్ చేపట్టామని తెలిపారు. ఈ వెరిఫికేషన్ నిమిత్తం రెవెన్యూ, పోలీస్, కస్టమ్స్, పౌరసరఫరాలు, పోర్టు అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీ స్టెల్లా ఎల్ నౌకలో ఉన్న మొత్తం బియ్యాన్ని తనిఖీ చేసి నమూనాలు సంబంధిత డాక్యుమెంట్లను తీసుకుని విశ్లేషించి నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. షిప్పులోనికి బియ్యం ఏ ఎగుమతిదారు నుండి షిప్పులోకి వెళ్లింది అతనికి ఏ మిల్లులు



బియ్యం సప్లయి చేసాయి ఎగుమతిదారుడు మిల్లులకు సంబంధించిన బిల్లులు, ఎగుమతిదారు నిల్వలు ఉంచిన గొడౌన్ నుంచి షిప్పు వరకూ జరిపిన రవాణాకు సంబంధించిన ట్రక్ షీట్లు తనిఖీ కూలంకుషంగా చేస్తుందన్నారు. ఈ తనిఖీ ద్వారా షిప్పులో ఉన్నది పిడిఎస్ బియ్యామా పిడిఎస్ బియ్యమైతే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినదా అనే అంశాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఒక వేళ బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన బియ్యం అయితే ఎగుమతి చేయవచ్చా అనే అంశంపై న్యాయ సలహాలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం స్టెల్లా ఎల్ నౌక పోర్ట్ కంట్రోల్లోనే ఉందని కమిటీ నివేదిక ఆధారంగా ఈ అంశంలో తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా ఇందులో భాగంగా రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లయిస్, పోర్ట్, కస్టమ్ అధికారులకు బియ్యాన్ని ఏలా తనిఖీ చేయాలి శాంపిల్ ఎలా తీయాలి దానిని ఎలా పరీక్షించాలి అక్రమాలు గుర్తిస్తే ఏవిధంగా కేసు నమోదు చేయాలనే అంశాలపై ప్రత్యేక అవగాహన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక టీములు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రేపటి నుండి బియ్యం అక్రమ తరలింపు గురించి సమాచారం అందినపుడు ఈ టీములు తక్షణం స్పందించి తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టేందుకు చెక్ పోస్ట్ లను మరింత బలోపేతం చేస్తున్నామని 24 గంటలు తనిఖీలు నిర్వహించేలా మూడు షిఫ్టులో శిక్షణ కల్పించిన టీములను నియమిస్తున్నామని తెలియజేశారు. పోర్టుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఈ టీములు తనిఖీ చేసి పిడిఎస్ రైస్ తరలిస్తున్నట్లు గుర్తిస్తే వాహనాలను, లోడ్ను సీజ్ చేసి వాహనం ఏ గొడౌన్ నుండి వచ్చిందో గుర్తించి ఆ గొడౌన్లో ఇంకా అటువంటి బియ్యం ఉంటే దానికి కూడా సీజ్ చేస్తాయన్నారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకూ బయటి జిల్లాల నుండి కాకినాడ పోర్టుకు వచ్చే బియ్యాన్ని ఆయా జిల్లాల్లోనే తనిఖీ చేసేందుకు ప్రమాణిక విధివిధానాలను రాష్ట్ర స్థాయిలో రూపొందించి అమలు చేయనున్నారని తెలిపారు. బియ్యం అక్రమ రవాణా, తనిఖీల నిర్వహణకు సంబందించి తమ దృష్టికి వచ్చిన సమాచారాన్ని తెలియజేయాలని అందరి సహకారంతో రేషన్ బియ్యం అక్రమాల జాడ్యాన్ని సమర్ధవంతంగా అరికడతామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి
# రాజీనామా చేయాలి

**తెదేపా ప్రభుత్వానికి పులివెందులంటే ఎందుకు చిన్న చూపు**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్03 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, గత ఐదేళ్ల వైకాపా



పాలనలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, తో కలిసి పట్టణంలోని జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇచ్చిన ఎనిమిది వేల ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయని ఆయన అన్నారు. ఇల్లు లేని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అప్పు చేసి 35 వేలరూపాయలు చెల్లిస్తే గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణ పనులను ఈ ప్రభుత్వం కూడా పులివెందులపై చిన్న చూపు చూస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే పులివెందుల రూపురేఖలు మారుస్తామని చెప్పిన టిడిపి నాయకులు జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇండ్ల గురించి ఎందుకు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందులపై చిన్న చూపు చూడకుండా నిలిచిపోయిన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించి పేదలకు పంపిణీ చేయాలన్నారు. పులివెందులను చిన్నచూపు చూసి జగనన్న కాలనీలో ఇళ్లను అలానే వదిలేస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసేందుకు కూడా మేము సిద్ధమన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి పులివెందులలో కనిపిస్తుందని అభివృద్ధి అంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే అభివృద్ధిని అది కాంగ్రెస్ పార్టీతోనేసాధ్యమవుతుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందులను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి పేదలకు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల మండల అద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి,నాయకులు వినోద్ కుమార్ రెడ్డి ,శంకర్ రెడ్డి, రాజారెడ్డి, అంకిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ,సాయి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఏడువారాల వెంకన్నకు భక్తులు విరాళం

**ఆత్రేయపురం డిసెంబర్ 03 సూర్యన్యూస్ :** ఏడు వారాల వెంకన్నకు భక్తులు విరాళం చేశారు. ఏడు వారాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవముగా పిలవబడే కోనసీమ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామికివిశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం చెందిన, మారిశెట్టి వరలక్ష్మి వారి కుటుంబ సభ్యులు కలిసి 51,000 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు.దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కృతజ్ఞతలు తెలిపి వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి సత్కరించారు.



## వరదలు వచ్చి మూడు నెలలైనా గుంటలు
# పూడ్చని అధికారులు

**జగ్గయ్యపేట డిసెంబర్03 సూర్య న్యూస్ :** పట్టణ పరిధిలో మూడు నెలల కింద వచ్చిన వరదలు వల్ల ఏర్పడ్డ గుంటలను అధికారులు ఇప్పటివరకు పూడ్చలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట ఎవరైనా ఆ గుంటలలో పడి చనిపోతే గాని అధికారులు స్పందించరా అని ప్రశ్నిస్తున్నారు? మూడు నెలల క్రితం వచ్చిన వరదల కారణంగా పట్టణంలోని ఆర్టీసీ కాలనీ పరిధిలోని వేపల వాగు ఉధృతి కారణంగా వాగు బ్రిడ్జిల పిల్లర్లు, బ్రిడ్జిల పక్కన, రోడ్డు పక్కన మట్టి కోతకు గురై సుమారు 10 నుంచి 15 అడుగుల మేర గుంటలు ఏర్పడ్డాయి, స్థానిక అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా మట్టితో గుంటలను పూడ్చడం లేదని, రాత్రి సమయాలలో చీకటిలో కనపడక గుంటలలో పడి మరణిస్తే బాధ్యత ఎవరు వహిస్తారని?, రోడ్డు కింద మట్టి కొట్టుకుపోయి సీసీ రోడ్డు కూడా విరిగి పడే పరిస్థితి ఉందని. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు ప్రజల ప్రాణాల పట్ల బాధ్యత యువతంగా వ్యవహరించకపోవడం దారుణం అని. కనీసం నాయకులైన స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు మేల్కొని ఆర్టీసీ కాలనీలోని గుంటలను పూడ్చాలని, లేకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఆర్టీసీ కాలనీ వాసులు తెలియజేస్తున్నారు.





# ప్రభుత్వ భూములకు రెవిన్యూ అధికారులే సంరక్షకులు

**రెవిన్యూ అధికారులు పనితీరు మారకపోతే కఠిన చర్యలు ..అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు**

**ఈ నెల 5 నుండి రెవిన్యూ సదస్సులు.... జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్**

**పాడేరు డిసెంబర్03 సూర్యన్యూస్:** ప్రభుత్వ భూములకు రెవెన్యూ అధికారులు సంరక్షకులను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరమైన పౌర సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపడాలని అన్నారు. పౌర సేవలు అందించడంలో జాప్యం జరగకూడదని అన్నారు. ప్రజలకు కావలసిన కుల ధ్రువీకరణ పత్రాలు, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు వేగంగా జారీ చేయాలని పేర్కొన్నారు. మ్యుటేషన్ ప్రక్రియ పక్కగా జరగాలని సూచించారు. మ్యుటేషన్లలో అక్రమాలకు అవినీతికి పాల్పడితే ఉద్యోగాలు తొలగిస్తామని హెచ్చరించారు. ఈనెల 5వ తేదీ నుండి జనవరి 8 వరకు జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని చెప్పారు. రెవిన్యూ సదస్సులో సమస్యలను గుర్తించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులో 60 శాతం సమస్యలు పంచాయతీ పరిష్కారం జరగాలని అన్నారు. రెవిన్యూ సదస్సులపై ముందుగా షెడ్యూల్ ప్రకటించి ప్రజలను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. 15 రోజుల్లో భూ అక్రములపై సర్వే పూర్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం జరిగితే సంబంధిత భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ప్రభుత్వ భూములపై ఆడిట్ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు, ఈవో పి ఆర్ డి లు ప్రభుత్వ భూములను ఆడిట్ చేయాలని స్పష్టం చేశారు.






ఆక్రమణలపై తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కరించాల్సిన ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని చెప్పారు. మండల స్థాయి సమస్యలు కలెక్టర్ వరకు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. డిసెంబర్ నెలలోగా ఈ ఆఫీస్ ప్రక్రియకు అవసరమైన పనులు పూర్తిచేసి వచ్చే జనవరి ఒకటో తేదీ నుండి తాహసిల్దార్ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ ప్రక్రియ జరగాలన్నారు. తాహసిల్దార్ కార్యాలయం నుండి ఫైల్స్ అన్ని ఈ ఆఫీస్ నుండి పంపించాలని సూచించారు. రీసెర్వేపై గ్రామాలలో గ్రామసభలు నిచెప్పారు చెప్పారు రీసర్వే ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ మాట్లాడుతూ మీకోసం (పి. జి. ఆర్.ఎస్) సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి తాహసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. సేవాపరమైన సమస్యలకు వీఆర్వోలు బాధ్యత వహించాలాన్నారు. జిల్లాలో భూ సమస్యలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. భూ వివాదాలు భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. వీఆర్వోలు, తాహసిల్దార్ కార్యాలయాల్లోనూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలకు వచ్చినపుడు రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . మండల స్థాయిలో స్వీకరిస్తున్న ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ పద్మలత, పాడేరు డివిజన్లోని తాసిల్దార్లు, పీఎంయు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, డిప్యూటీ తాసిల్దారులు, ఆర్. ఐ లు, వి.అర్.వోలు సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 04 డిసెంబర్, 2024

## మిల్లర్లు అన్ని రకాల ధాన్యం
# కొనుగోలు చేయాలి

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

**కృష్ణాజిల్లా బ్యూరో /చల్లపల్లి డిసెంబర్ 03 సూర్య న్యూస్** రైతు సేవా కేంద్రం నారమ్స్ ప్రకారం మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు



సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కు విన్నవించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రైతులు, మిల్లర్లు, అధికారులతో ధాన్యం కొనుగోళ్ళపై ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం నారామ్స్ ప్రకారం రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని పేర్కొన్నారు. రైతు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతు సేవా కేంద్రంలో వచ్చిన తేమ శాతం కంటే మిల్లర్ల దగ్గర తేమశాతం పెరుగుతుందని, దాని ఆంతర్యం ఏమిటో తమకు అర్థం కావడం లేదని బుద్ధప్రసాద్ కు వివరించారు. రైతు సేవా కేంద్రాల్లో డ్రయర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని వివరించారు. మిల్లర్ల దోపిడీ నుండి రైతులను కాపాడాలని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎంటీయూ 1262, ఎంటీయూ 1318 రకం కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రానికి వెళ్లి ధాన్యం విక్రయాలకు ప్రభుత్వ అధికారుల సహకారం తీసుకోవాలనిసూచించారు.రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని మిల్లర్లకు ఎమ్మెల్యే సూచించారు.సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, దివితాలూకా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్.శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఇంచార్జి తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ డాక్టర్ అనగాని వెంకటరమణ, సివిల్ సప్లైస్ డీటీ శ్రీనివాసరావు, ఏఓ జీ.సాయి సింధు, ఆర్ఐ కృష్ణమోహన్, రైతు ప్రముఖులు నిడమానూరు దిలీప్ కుమార్, యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల శివ, గొరిపర్తి సుబ్బారావు, హనుమానుల బెనర్జీ, వేమూరి రత్నగిరి, గుత్తికొండ వంశీకృష్ణ, వాసిరెడ్డి రాకేష్, శివప్రసాద్, మేకా శివ నాగేశ్వరరావు, తాతా ప్రదీప్, పరిశే మౌళి, జనసేన నాయకులు బొందలపాటి వీరబాబు, సూదాని నందగోపాల్, రైతు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచదివ్యాంగుల దినోత్సవం

**చింతూరు డిసెంబర్ 03 సూర్యన్యూస్ :** చింతూరులోని ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ సెంటర్ భవిత్ సెంటర్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా



జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎండిఓ చైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మండల స్థాయిలో భవితాసెంటర్ లో అందించే సేవల్ని దివ్యాంగ చిన్నారులు సద్వినియోగం చేసు కోనేటట్లు తల్లిదండ్రలు అవగాహన కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పండా కిష్టయ్య , ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్యామ్ రాజు చిన్నారుల అభివృద్ధి చెందుతున్న తీరును కొనియాడారు.ఈ సందర్భంగా పిల్లలకు, స్వీట్, హాట్, స్నాక్స్, రగ్గులు, బహుమాతులు అందజేశారు. శ్యాం సుందరబాబు, అమతి కే.జయక్ష్మీ ,శారద దివ్యాంగుల, తల్లి. దండ్రులు పాల్గొన్నారు.

## వైకుంఠం ప్రసాద్,జ్యోతి ఆదేశాలతో జోరుగా
# తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం


**హొళగుంద డిసెంబర్ 03 సూర్య న్యూస్:** మండలంలోని బీజీహళ్లి మరియు తదితర గ్రామాలలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో



బిజి హళ్ళి క్రమంలో వైకుంఠం ప్రసాద్ ,జ్యోతి ఆదేశాల మేరకు తెదేపా కార్యకర్తలు టిఎన్టియుసి మల్లికార్జున, తెదేపా యువ నాయకుడు వీరేంద్ర, ల్యాబ్ గిరిలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామంలో ఇంటింటా పర్యటించి కార్యకర్తలకు తెదేపా సభ్యత్వ నమోదు ప్రక్రియను గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం ద్వారా కార్యకర్తలుగా చేరిన వారందరికీ ప్రభుత్వం పథకాలు ముందస్తుగా అందుతాయని, అలాగే ప్రమాదం జరిగిన వెంటనే వారికి బీమా కూడా ఉంటుందని వారు కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకుంఠం ప్రసాద్ జ్యోతి అభిమానులు, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెరవలిలో ప్రారంభమైన
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**మద్దికెర డిసెంబర్ 03సూర్య న్యూస్ :** దుఃఖానికి కారణం అవిద్య అని, ఆ అవిద్యను దూరం చేసి, శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది బ్రహ్మ విద్య అని, అటువంటి బ్రహ్మ




విద్య సాంప్రదాయానికి మూలం భారతదేశమని, ఇటువంటి చరిత్ర కలిగిన ఈ దేశంలో పుట్టడం మన పూర్వజన్మ సుకృతమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మద్దికెర మండలం, పెరవలి గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల సందర్బంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం డాక్టర్ ఎస్. దేవి దయానంద సింగ్ చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. తదనంతరం భజన మండలి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వెంకట రామ వర్మ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రబ్బా వీరయ్య, ప్రధానార్చకులు కొమండూరి రంగనాథా చార్యులు, స్థానిక భక్త బృందం సభ్యులు పారా రామచంద్ర ప్రసాద్, పురుషోత్తమ చౌదరి, ధర్మ ప్రసార ప్రముఖ్ డి. హనుమంతరావు రామలింగారెడ్డి, సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన భవన్ , నాల్గవ తరగతి ఉద్యోగుల భవన్ దుకాణా సముదాయాలు
# గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలి

### గిరిజనేతరులకు ఖాళీ చెప్పించాలి ..జె ఏ సి చొరవ తీసుకోవాలి: గిరిజన నిరుద్యోగ యువత డిమాండ్

**పాడేరు డిసెంబర్ 03సూర్య న్యూస్:** గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక అల్లాడుతున్నారు. ఉన్నత చదువులు చదివి కూడా ఉద్యోగ అవకాశాలు రాక బ్రతుకు తెరువు కోసం పొట్ట కూటి కోసం భార్య పిల్లలను వదలేసి ఇతరేతర ప్రాంతాలకు వెళ్లి కూలీలుగా మారుతున్నారు.ఈ ప్రాంతానికి వుండాల్సిన వారు ఎక్కడో ఉంటున్నారు. వేరే ప్రాంతాలకు చెందిన వారే ఇక్కడ ఉంటూ గిరిజనులకు మోసం చేస్తూ వ్యాపార లాభాలు ఆర్జిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం మనవారికి మనవారే సహకరించక పోవడమే ఇందుకు కారణం...? కాని రోజు రోజుకు గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య వైర్యాం పెరుగుతుంది. ఇదివరకు పాడేరు పట్టణంలో రోడ్ విస్తరణ పనులు చేయాలనే ఉద్దేశంతో ల్యాండ్ మార్క్ చేశారు. వారి దుకాణా సముదాయాలు పోతుందనే భావనతో ఆపేందుకు కుట్ర చేసే క్రమంలో గిరిజనేతరులు అమరావతి ప్రయాణం అయ్యారు. దీంతో లోకాల్గా వర్తక సంఘం నేతలకు.



గిరిజనులకు మధ్య పోరాటం మొదల అడుకొన వర్తక




సంఘం నేతల దుకాణాల్లో గిరిజనులు క్రయ విక్రయాలు జరగకూడదని జె ఏ సి తీర్మానం చేసి ఆమోదం తెలిపింది.... కాగా ఇదే గిరిజన ప్రాంతంలో పాడేరు జిల్లా కేంద్రంలో గిరిజన భవన్, మరియు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ భవన్ ప్రస్తుతం కొన్ని దుకాణాలు ఏళ్ల తరబడి గిరిజనేతరులకు ఇచ్చారు. దాంతో అక్కడే కూరుకుపోయి ఖాళీ చేయడానికి ముందుకు రాకుంటున్నారు. దీని వల్ల కొంత మంది గిరిజన నిరుద్యోగ యువత కలిసి లోకల్గా ఉంటూ వ్యాపారం చేసుకోవాలని ముందుకు వస్తున్నా సహకారం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జె ఏ సి నాయకులు స్పందిస్తూ గిరిజన భవన్, నాల్గవ తరగతి ఉద్యోగుల భవన్ లో ఉన్న వ్యాపార సముదాయా దుకాణాలు ఖాళీ చేసి యువతకు ఇవ్వాలని కోరుతూన్నారు.కాగా జె ఏ సి నాయకులు స్పందిస్తారో లేదో వేచిఉండాల్సి ఉంది.

## చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

### రూ. 3 లక్షలు నగదు, 48 గ్రాములు బంగార ఆభరణాలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్

**ఆత్రేయపురం డిశంబర్ 03 సూర్య న్యూస్ :** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన విశ్వనాధుల వీరభద్రరావు ఇంట్లో నవంబర్ 26వ తేదీన రూ. 3 లక్షల నగదు,



48 గ్రాముల బంగారు ఆభరణాలు (నెక్లెస్) గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్ కేసు నమోదు చేశారు. ఈ కేసు పై ప్రత్యేక దృష్టి పెట్టిన రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో వీరభద్ర రావు సమీప బంధువులపై సీఐ విద్యాసాగర్ అనుమానం వ్యక్తం చేస్తూ వారిదైన శైలిలో దర్యాప్తు చెయ్యిగా చొప్పెల్ల వద్ద అనుమానస్పదంగా తిరుగుచున్న కడియం మండలం రాజవోలు గ్రామానికి చెందిన తమ్మ వినోద్ కుమార్, అదే గ్రామానికి చెందిన ఏలూరు పవన్ కుమార్ లను నిలదీయడంతో ఈ నేరం తామే చేసినట్లు అంగీకరించగా వారిని అరెస్టు చేసి వారు దొంగలించిన రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ విద్యాసాగర్ తెలిపారు. అతి తక్కువ కాలంలో ఈ కేసును చేదించిన రావులపాలెం సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్, ఇన్చార్జ్ ఎస్సై ఎస్ రాము, సిబ్బంది ఎస్ బ్లేస్సన్, పి గంగాధర్, బి నెహ్రూ, బి శ్రీనివాసు, సిహెచ్ దుర్గాప్రసాద్ లను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, కొత్తపేట డిఎస్పి వై గోవిందరావు అభినందించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట డిసెంబర్03 సూర్యన్యూస్** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని సీతారామపురం ఎంపీపీ స్కూల్లో ఉన్న భవిత కేంద్రం



దివ్యాంగులతో ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు దివ్యాంగులకు ఇటీవలే నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు కృషి చేస్తూ వారికి ఆర్థికంగా చేయూతనందిస్తున్నదని అన్నారు. ఇటీవలే జగ్గయ్యపేట పట్టణంలో ఉక్కు కళా వేదికలో జరిగిన స్వయం శక్తి విభిన్న ప్రతిభవంతుల సంక్షేమ అభివృద్ధి సభలో దివ్యాంగులు,వారికి ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారని, వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని తాతయ్య హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు, సూర్యదేవర రాంప్రసాద్, షేక్ మదార్, శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాసరావు, సూర సతీష్,శివరాం నాయక్, ఉదయలక్ష్మి, జానకి, నాగమణి, గోనుగుంట్ల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిపరాశక్తిని కొలచండి అందరూ
# ఆనందంగా ఉండండి


**పామిడి డిసెంబర్ 03 సూర్య న్యూస్** మండల పరిధిలో గజిరంపల్లి గ్రామంలో నిలిచినటువంటి సుంకలమ్మ దేవాలయంలో మంగళవారం ప్రధాన అర్చకుడు సుధాకర్



స్వామి భక్తాదుల ఆధ్వర్యంలో అమ్మవారికి పలుకూలతో అందరినీ ఆకట్టుకునే విధంగా అలంకరించారు అనంతరం భక్తాదులు మాట్లాడుతూ మేము కొన్ని సంవత్సరాల నుండి అమ్మవారిని దర్శించుకుంటున్నాము అమ్మవారిని కొంచెం వారికి వారి కుటుంబాలు ఎప్పుడు అన్ని రకాల అభివృద్ధి చెంది ఆనందంగా జీవిస్తారని ఒక గొప్ప నమ్మకం ఇక్కడ ఉన్నటువంటి ఆలయ పూజారి అతి చిన్న వయసులోనే మక్కాదుల ఆధ్వర్యంలో దాదాపు 60 లక్షలు పైగా ఖర్చుపెట్టి ఆలయం కట్టించారు ఈ మధ్యకాలంలో కొంతమంది భక్తి ముసుగులో ఉంటూ దేవాలయాలు మీదే కట్టించాము మాదే జరగాలని కాలంలో కూడా ఇలాంటి భక్తాదులు ఉండటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో...
# సృజనాత్మక అంశాలపై పోటీలు


**కృష్ణా బ్యూరో చల్లపల్లి డిసెంబర్ 03 సూర్య న్యూస్** విద్యార్థినీ, విద్యార్థులు సెల్ ఫోన్లను పక్కనపెట్టి క్రమశిక్షణ,పట్టుదలతో శ్రద్ధగా చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదిగి అందరి





మన్ననలు పొందుతారని చల్లపల్లి ఎస్సై పి.ఎస్.వి .సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో సోషల్ వీక్ (సామాజిక వారం)లో భాగంగా 3, 4, 5వ తరగతి పిల్లలకు సృజనాత్మకమైన, వినూత్నమైన ఆలోచనలు పెంపొందించే విధంగా వివిధ అంశాలపై మంగళవారం పోటీలు నిర్వహించారు.న్యూస్ పేపర్ మేకింగ్, ఆర్ట్, స్టేట్ వైజ్ ఫుడ్ కార్నివాల్ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ఎస్ఐ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన కల్పించేందుకు శ్రీ చైతన్య స్కూల్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.తరగతి గదులలో పాఠాలకు మాత్రమే పిల్లల్ని పరిమితం చేయకుండా చుట్టూ జరిగే అంశాలపై కూడా అవగాహన కల్పించినప్పుడే వారు మరింత ఉన్నతంగా ఆలోచించి వృద్ధులకు వస్తారని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.సురేష్, ప్రైమరీ ఇన్చార్జి ఎస్తేరు రాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

### విభిన్న ప్రతిభావంతుల పట్ల స్నేహ సమభావముతో మెలగాలి:ఎంఈఓ సుదర్శన్ రెడ్డి






**నందవరం డిసెంబర్ 03 సూర్య న్యూస్** సమాజంలో ప్రజలందరూ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగులు) పట్ల చిన్న చూపు, అవహేళన చేయకుండా వారితో స్నేహపూర్వకంగా సమభావముతో మెలగాలని మండల విద్యాశాఖ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన నందవరం స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల పాఠశాల ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .దివ్యాంగులకు అవయవ లోపాలు వారికి భగవంతుడిచ్చిన గొప్ప వరమన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు, శిక్షణ, ప్రత్యేక సౌకర్యాలు నేటికీ అమలుపరుస్తూ వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభాపాటవాల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి మరియు మిగతా పిల్లలందరికి బహుమతులను అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు తమ పిల్లలను మిగతా పిల్లలతో పాటు సమానంగా చూస్తూ , వికలత్వం అనేది భగవంతుడిచ్చిన గొప్ప వరంగా భావించి వారిలో ఎల్లప్పుడూ సంతోషాన్ని ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బన్న, సిఆర్ఎంటి ఉరుకుందు, దివ్యాంగుల పాఠశాల (నాన్ భవిత కేంద్రం) ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### క్రిస్మస్ పండగను పురస్కరించుకొని

## పేదలకు చీరలు పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 03 సూర్య న్యూస్ :** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం రాయలసీమ తిప్ప కాలనీ




గ్రామంలోని గిరిజనులకు చీరలు పంపిణీ చేయాలని పాస్టర్ జాషువా డానియల్, పాస్టర్ ఇస్సాకు తెలియజేయగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చీరలు మరియు 2025వ నూతన సంవత్సరపు క్యాలెండర్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, పాస్టర్ జాషువా డానియల్, పాస్టర్ లాజరు, డాని బాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పేదవారికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తున్నామని తెలిపారు .

### అంబక పల్లె నుంచి ప్రారంభమ్కెన శబరిమలై

## 8వ మహా పాదయాత్ర

**వైసిపి నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యం లో మహా పాదయాత్ర**

**పులివెందుల/లింగాల డిసెంబర్ 03 సూర్య న్యూస్** మండల పరిధిలో ని అంబకపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి శబరిమలై 8వ మహా



పాదయాత్ర ప్రారంభమైంది. మంగళవారం లింగాల మండలం అంబకపల్లె నుంచి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర పులివెందులకు చేరుకుంది. అంబకపల్లె ఆవుల స్వామి దేవాలయం లో అయ్యప్ప స్వామికి పూజలు చేసి ఇరుముడి కట్టుకొని పాదయాత్రగా బయలుదేరారు. అంబకపల్లె నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర సందర్బంగా గ్రామ గ్రామనా ప్రజలు పాదయాత్ర బృంధానికి హారతులిచ్చి స్వాగతం పలికారు. ప్రతి పల్లెలోను వేడుకగా మెరవని నిర్వహించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అయ్యప్ప భక్తి గీతాలాపనతో పాదయాత్రలో పాల్గొన్న స్వాములు ప్రజల, భక్తుల ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించారు. పాదయాత్ర పులివెందులకు చేరుకున్న సందర్బంగా పెద్ద ఎత్తున భక్తులు, పట్టణ ప్రజలు పాదయాత్ర బృంధానికి ఘన స్వాగతం పలికారు. వరుసగా 8వ సారి మహా పాదయాత్ర చేపడుతున్న స్వాములకు అయ్యప్ప అశీస్సులు మెండుగా ఉండాలని, మహా పాదయాత్ర సజావుగా సాగాలని, పాదయాత్ర పూర్తయ్యే వరకు స్వాములకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని భక్తులు అకాంక్షించారు. ఈ మహా పాదయాత్ర వైఎస్అర్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల మీదుగా 24 రోజుల పాటు కొనసాగనుండగా, మొత్తం 800 కి.మీల మేరా సాగనుంది. పాదయాత్రలో భాగంగా ఇరుముడిని తలపై పెట్టుకొని అయ్యప్ప శరణు ఘోషతో ఈ పాదయాత్ర కొనసాగించనున్నారు.

### 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ...

## గిరిజనేతరుడే నేరుగా పెద్ద భవన నిర్మాణం

**ఇంత పెద్ద భవన నిర్మాణానికి పంచాయతీ అనుమతి ఉందా...?**

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు జె ఏ సి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం...?**

**పాడేరు డిసెంబర్ 03సూర్య న్యూస్** జిల్లా కేంద్రంలో జిల్లా ఏర్పడ్డ నుండి భూములకు రెక్కలు రాగా..1/70 చట్టాన్ని తూట్లు పొడుస్తు గిరిజనేతరుల భవన నిర్మాణాలు



అధికమైంది. అడ్డు అదుపు లేకుండా అడ్డగోలుగా పంచాయతీ అనుమతులు లేకుండా అధికారుల కళ్లుగప్పి ఇష్టమొచ్చినట్లు బరి తెగించి పెద్ద పెద్ద భవన నిర్మాణలు చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ పాడేరు ఐ టి డి ఏ కు కూతవేటు దూరంలో ఉన్న బక్కల పనుకు లో గంజి. రమణ (కాంట్రాక్టర్)అనే గిరిజనేతరుడు చూడండి ఎంత పెద్ద విశలవంతమైన భవనం నిర్మిస్తున్నాడో చూడండి. దీనికి పంచాయతీ అనుమతి కూడా లేదనే వాదన కూడా బలంగా వినిపిస్తుంది. అంటే గిరిజనే తరులు ఎంతటికి తెగించారో ఇట్టే అర్థమవుతుంది. మరో వైపు బినామీ పేర్లతో ఇల్లు, భావనలు, వ్యాపార సముదాయాలు,నిర్మాణాలు చేస్తున్నారు. 1/70చట్టాన్ని తూట్లు పొడుస్తు పెద్ద ఎత్తున భవన నిర్మాణం చేస్తున్న గంజి. రమణ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు జె ఏ సి సిద్ధం అవుతున్నట్లు సమాచారం.జె ఏ సి ఫిర్యాదుతో జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొంటారో లేదో వేచిఉండాల్సి.

## బాల చైతన్య స్ఫూర్తి ఆటల పోటీలు

**జగ్గయ్యపేట డిసెంబర్ 03 సూర్యన్యూస్** పట్టణంలోని శ్రీ గంటేల వెంకట జోగయ్య బాయ్స్ హైస్కూల్ నందు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో



నిర్వహించే బాలచైతన్య స్ఫూర్తి ఆటల పోటీలను మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావులతో కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా ప్రాంగణంలోనూ కొంత సమయం కేటాయించి ఆటలు ఆడాలని అన్నారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ బలుసుపాడు గురుదాం వ్యవస్థాపకులు ప్రముఖ తాత్వికులు గంటేల వెంకటరమణ 8 సంవత్సరాల క్రితం బాలచైతన్య స్ఫూర్తి నామకరణంతో విద్యార్థులకు వివిధ క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశారని అన్నారు. ఈ బాల చైతన్య స్ఫూర్తి ద్వారా విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం ఇతర ఆటల పోటీలు చదువు మానవతా విలువలు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగి ఉండాలనేది ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు ప్రతిరోజు క్రీడల్లో పాల్గొంటే శారీరక దృఢత్వం, ఆరోగ్యం చలాకితనం కలిగి ఉంటారన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో ఎలా జీవించాలి మానవతా విలువలు పర్యావరణ పరిరక్షణ కోసం తమవంతుగా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలి అన్న దానిపై అవగాహన ఉండాలి అన్నారు. విద్యార్థుల లో వినయ విధేయతలు కలిగి ఉండేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం చిన్న బాబు,మేక వెంకటేశ్వర్లు,మైనేని రాధాకృష్ణ, ఎలమంచిలి రాఘవ, కొఠారు సత్యనారాయణ ప్రసాద్,గింజుపల్లి రమేష్, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి,సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, వడ్లమూడి రాంబాబు, కళ్యాణం కృష్ణారావు,ధూళిపాళ్ల లక్ష్మణరావు, కానూరి కిషోర్, శ్రీరాం నిహార్, కాకులపాటి కృష్ణమోహన్, మెడక కోటేశ్వరరావు, కోటగిరి సుధాకర్, షేక్ మదార్, పునుగుపాటి పుల్లారావు, షేక్ జమీర్, గోగుల సీతారాములు, పితాని శ్రీనాథ్, రావూరి శ్రీను, కళ్యాణం సూర్యప్రకాష్, ప్రేమ్చంద్, శ్రీనివాస్, శేషగిరి ,పెంటేల శ్రీను,వంకాయలపాటి బ్రహ్మం, ముళ్ళపూడి అప్పారావు మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా విపిఆర్ ఫౌండేషన్

**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 107 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణి**

**దివ్యాంగుల పెన్షన్ 3 వేల నుంచి 6 వేలుకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు**

**ప్రజాసేవ చేయడం కోసమే మేం ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చాం**

**పరోపకారం ఆశించని ప్రజాసేవ చేయడమే విపిఆర్ ఫౌండేషన్ లక్ష్యం - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు/ కోవూరు డిసెంబర్ 03 సూర్య న్యూస్ :** సామాజిక సేవా కార్యక్రమాల చేసేందుకే విపిఆర్ ఫౌండేషన్



స్థాపించామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కోవూరు నియోజకవర్గంలోని 107 మంది నడవలేని దివ్యాంగులకు ఆమె ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణి చేశారు. బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు, విడవలూరు, కోవూరు, ఇందుకూరుపేట మండలాలో నిర్వహించిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ అనేది రాజకీయాలకు అతీతమైన సేవా సంస్థ అన్నారు. తాను రాజకీయాలలో రాక ముందునుంచే విద్యా, వైద్యం, వికాసం మరియు ఆధ్యాత్మిక రంగాలలో వి.పి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజాసేవ చేయడం కోసమే పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో పాటు తానూ ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చామన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు పలువురు దివ్యాంగులు ట్రై సైకిళ్ళు కావాలని కోరారన్నారు. వారి అభ్యర్ధన మేరకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆగస్టు 15 న 40 మందికి బ్యాటరీతో నడిచే ఎలక్ట్రానిక్ ట్రై




సైకిళ్ళు అందచేసినట్లు వివరించారు. అనంతరం ట్రై సైకిళ్ళు కావాలని పలు విజ్ఞప్తులు రావడంతో కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఓ సర్వే నిర్వహిస్తే బుచ్చిరెడ్డి పాళెం మండలంలో 26 మంది కోవూరులో 17 మంది ఇందుకూరుపేటలో 32 మంది విడవలూరులో 27 మంది కొడవలూరులో 07 మంది నడవలేక అవస్థలు పడుతున్న 107 మంది దివ్యాంగులను గుర్తించామన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందివ్వడం చాలా ఆనందంగా వుందన్నారు. ఇటీవల విపిఆర్ ఫౌండేషన్ చేసే సేవా కార్యక్రమాలలో భాగంగా తిరుపతిలోని స్విమ్స్ వైద్యుల పర్వేక్షణలో కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 4 వేల 254 మందికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి ప్రాధమిక దశలో వున్న దాదాపు 667 మందిని గుర్తించి ఉచిత వైద్య సేవలకై తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో గత ఇరవై ఏళ్లుగా పూడికలు తీయని సాగునీటి కాలువలలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగునీటి కాలువలలో పూడిక తీసే పనులు చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం




చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలలో సైతం ఎటువంటి వివక్షకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్ 3 వేల నుంచి 6 వేలకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలియచేసారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో చేయగల సమర్ధత చంద్రబాబు నాయుడు గారికే వుందని ముఖ్యమంత్రిని ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి టిడిపి అధ్యక్షులు ఎంవి శేషయ్య, అడపాల అనీష్ రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి రాష్ట కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, కొడవలూరు టిడిపి అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి, ఇందుకూరుపేట టిడిపి టిడిపి అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, ముంగమూరు శ్రీహరి రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో ఆలూరు ప్రభుత్వ




జూనియర్ కళాశాల యందు డిసెంబర్ 6వ తేదిన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్. ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ వి.రమాదేవి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు శనివారం ఉదయం 10గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో అమర రాజా గ్రూప్స్, నవ భారత్ ఫర్టిలైజర్స్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, చదివి 18-35 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 నుండి 15 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9010003132 నంబర్ ను సంప్రదించగలరన్నారు.

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఎంఎంజెఎస్

**రాయదుర్గం డిసెంబర్ 03 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండలంలోని ఘోరం బావి గ్రామంలో దళితుల పట్ల వివక్షత గురించి మండల తాసిల్దార్ కు ఇన్స్పెక్టర్ సబ్



ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం అందజేశారు, ఉన్నతాధికారులు కులాల సంఘాలు నాయకులు ఎం ఎం జే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానే పల్లి మధ్యాహ్నప్ప జిల్లా అధ్యక్షులు బిజెపి మంజునాథ ఎంఆర్పిఎస్ తాలూకా నాయకులు ఆర్ కొత్తపల్లి గోవిందు ఆలూరు గంగాధర్ వివక్షత పై అవగాహన కల్పించారు.

## ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు

**దేవనకొండ డిసెంబర్ 03 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ప్రపంచ దివ్యంగుల క్రాంతి మండల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవనికి అన్ని గ్రామాల నుండి ప్రతిభవంతులు దాదాపుగా 150 మంది హాజరు కావడం జరిగింది తరువాత



అవికలాంగులు అందరు కలిసి ముందుగా ర్యాలీకి వెళ్లి ర్యాలీలో వికలాంగుల హక్కులను రక్షించాలి, వికలాంగులకు 5% రిజర్వేషన్ అమలు చేయాలి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు , మరియు ఎంపీపీ లుముంబా, ఏబీఎన్ నరసన్న , ఏపీవో కృష్ణమూర్తి , డివిఎంసి సభ్యులు కాకర్ల శాంతి కుమార్,ఎస్ ఎస్ ఐ టీచర్స్ రమేష్ ఐ ఆర్ టి టీచర్ శివ , రామాంజనేయులు, సీక్రెట్ సంస్థ మాజీ కోఆర్డినేటర్ బాలరాజు సార్, మరియు సంస్థ కార్యకర్త ఉరుకుందమ్మా , క్రాంతి మండల సమైక్య ప్రెసిడెంట్ ధోని బజారి తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాత కాల్‌తో తస్మాత్ జాగ్రత్త

**యస్ఐ సూర్య శ్రీనివాస్**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్03 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గ జగ్గయ్యపేట మండలంలో తిరుమలగిరి గ్రామానికి చెందిన ఒక్క గృహిణికి నిన్న రాత్రి పూట





ం9184239581 77 నెంబర్ నుండి ఎవ్వరో గుర్తు తెలియని కాల్స్ వచ్చాయని దీనితో విసిగిపోయిన ఆ గృహిణి ఉదయాన్నే 100 కాల్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. చిల్లకలు పోలీసు స్టేషన్ కి వెళ్లి విషయం తెలియజేయమని కాల్ సెంటర్ వారు తెలియజేశారు. వెంటనే చిల్లకలు యస్ఐ సూర్య శ్రీనివాస్ వారి వద్దకు వచ్చి జరిగిన విషయాన్ని ఆ గృహిణి తెలియజేయగా యస్ఐ సూర్య శ్రీనివాస్ వెంటనే స్పందించి ఆ నెంబర్ ని బ్లాక్ చేయమని సిబ్బందికి పురమాయించారు. ఈ సందర్భంగా చిల్లకల్లు యస్ఐ సూర్య శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గుర్తు తెలియని కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేనియెడల అటువంటి గుర్తింపు కాల్స్ వల్ల ప్రజలు మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి గుర్తు తెలియని కాల్స్ రిసీవ్ చేసుకోవద్దని ప్రజలకు ఆయన తెలియజేశారు.

# తంటికొండ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం

**అసిస్టెంట్ రిజిస్టర్ రాజమహేంద్రవరం ఎం కృష్ణమోహన్ వెల్లడి**

**తూర్పుగోదావరి /గోకవరం డిసెంబర్ 03 సూర్య న్యూస్:** తంటి కొండ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం గా జరిగినట్లు అసిస్టెంట్ రిజిస్టర్ రాజ మహేంద్రవరం ఎం కృష్ణమోహన్ తెలిపారు. గోకవరం మండలం తంటి కొండ గ్రామంలో 273 మంది సభ్యులు గల ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ కి 9 చెరువులు ఉన్నట్లు వాటినే ఈ సంఘం సాగులో ఉన్నట్లు తెలిపారు. కాగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యవర్గానికి ప్రెసిడెంట్ గా లావేటి చిన అప్పారావు,కార్యదర్శి చప్పిడి పెంటా రాజు, వైస్ ప్రెసిడెంట్ పల్లా నరేష్ లను మరియు డైరెక్టర్స్ గా లావేటి శ్రీనివాసరావు,వెలిశెట్టి రాజు,పట్నాల ఏడుకొండలు,చెల్లు బోయిన దుర్గా ప్రసాద్,సమ్మింగి ముత్యాల మురళి లను ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.



నూతన కార్యవర్గాన్ని గ్రామ పెద్దలు బదిరెడ్డి అచ్చన్న దొర.బదిరెడ్డి నాగేంద్ర కుమార్ ( బాబీ ) మలిరెడ్డి శిరి, మిరియాల గాంధీ.తోట వీరబాబు.బదిరెడ్డి రవి కుమార్,నాగం వెంకట పతి,గెడ్డం బాబు, పెద్దాడ వెంకన్న దొర.చితల నాగు.పులపల్లి పెద్ద. లావాటి చిన బాపిరాజు,నెల్లి శ్రీనివాసరావు,సిరి బేరి వెంకట రమణ,బత్తిన దాలయ్య,వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు,కంచుమర్తి జయాబాబు,బాగతా రత్న రాజు, నెల్లి జమ్మయ్య తదితరుల సమక్షంలో జరగగా వీరంత నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ పూల మాలలతో సత్కరించారు. మత్యశాఖాధికారి పలువురు పర్యవేక్షణలో ఈ ఎన్నికల ఏకగ్రీవమైనట్లు తెలియజేశారు.

సూర్య

బుధవారం 04 డిసెంబర్, 2024

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్

# చైర్మన్ రుద్రకోటి సదాశివం

**సీఎం నారా చంద్రబాబు బీసీల అభ్యున్నతికి బాటలు**

**మాయమాటలతో జగన్ బీసీలను మోసం**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్0 3సూర్య న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు ఫెడరేషన్లు ఏర్పాటు చేస్తే,






సీఎం చంద్రబాబు నాయుడు వాటిని కార్పొరేషన్ లు చేసి భారీగా నిధులు కేటాయించి వారి సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. రాజమండ్రి రూరల్ కాతేరు పంచాయతీ పరిధిలోని శ్రీదేవి నగర్ నాయి బ్రాహ్మణ కాలనీని మంగళవారం ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి. సదాశివం సందర్శించారు. గ్రామంలో వెలిసిన శ్రీ" విజయ దుర్గా దేవి" అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత నాయి బ్రాహ్మణ కాలనీలోని నాయి బ్రాహ్మణ సోదరులు అందరినీ కలుసుకొని మాట్లాడారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని అయితే వాటికి ఒక్క రూపాయి కూడాకేటాయిం చలేదన్నారు. కార్పొరేషన్ల కు కేటాయించిన నిధులను కూడా నవరత్నాలకు మళ్లించేసారని ఇందువల్ల బీసీలకు ఎలాంటి ప్రయోజనం జరగలేదన్నారు. అంతేకాకుండా బీసీ సంక్షేమ పథకాలను, ఆదరణను నిలిపివేయడంతో రాష్ట్రంలో బీసీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు 15వేల రూపాయలు జీతాన్ని 20 వేలకు పెంచారన్నారు. ఆలయాల పాలక మండళ్లలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించిన ఘనత సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందన్నారు. అంతేకాకుండా బడ్జెట్లో బీసీల సంక్షేమానికి భారీగా నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి మూడు సిలిండర్లు చొప్పున అందించడం జరుగుతోందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు 4000 పెన్షన్లు కచ్చితంగా అందిస్తున్నది కూడా ఎన్డీఏ కూటమేనని తెలిపారు. త్వరలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో ఒకపక్క ప్రజా సంక్షేమం, మరోపక్క అభివృద్ధికి బాటలు వేస్తూ విజన్ ఉన్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు యావత్ భారతదేశాన్ని ఆకట్టుకుంటున్నారని ఆయన కొనియాడారు.

### లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన

# పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి

**పులివెందుల డిసెంబర్ 03 సూర్య న్యూస్** పులివెందుల నియోజకవర్గం లోని వివిధ కారణాలతో ఇబ్బందులకు గురైన ఆపదలో ఉన్నవారికి అన్ని విధాలా %చీణూ%



ప్రభుత్వము అండగా ఉంటుందని బిటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల తెలుగుదేశం కార్యాలయం నందు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులుకు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అందించడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ మొత్తం 25 లక్షల రూపాయలు విలువైన చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు కావడం సంతోషకరమని ఆయన అన్నారు. తెదేపా ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అని అన్నారు. ఆయనతోపాటు ఆయన సోదరుడు జోగి రెడ్డి కూడా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు బిటెక్ రవి అభినందనలు కృతజ్ఞ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, అజ్జుగుట్టు అమర్నాథ్ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం


**రాయదుర్గం డిసెంబర్ 03 సూర్య న్యూస్** గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేశారు, మంగళవారం రాయదుర్గం మండలంలోని కొండాపురం, వేపరాల,




రైతు సేవ కేంద్రాల పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు రబీలో సాగుచేసిన పంటలకు సంబంధించిన పంటల భీమకు సంబంధించి ప్రీమియమును రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు చెల్లించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వహించారు, గ్రామాల్లోని మొక్కజొన్న కంది పంట పొలాలను సందర్శించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సహాయ సరి కల్చర్ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## బెన్నేకల్లో దశాబ్దాల తాగునీటి సమస్య పరిష్కారం

**రాయదుర్గం డిసెంబర్ 03 సూర్య న్యూస్** కణేకల్ మండలం బెన్నేకల్లో దశాబ్దాల నుంచి రక్షిత మంచినీరు లేక ఫ్లోరోసిస్ తో బాధపడుతున్న ప్రజల సమస్యను డిప్యూటీ సీఎం



పవన్ కళ్యాణ్ పరిష్కరించారు. జూలై 14న గ్రామ ప్రజల దాహార్తి తీర్చేలా ఆర ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన ప్లాంటును ప్రారంభించారు. జగ్జీవన్ మిషన్ విధులతో నిర్మాణం చేపట్టి, సిఎస్ఆర్ నిధులతో 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ప్లాంటును అందుబాటులోకి తెచ్చారు.

### అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతుల నాయకత్వాన్ని,

# భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి

**ప్రతిభకు అంగ వైకల్యం అడ్డు కాదు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబర్ 03సూర్య న్యూస్ :** అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతుల నాయకత్వాన్ని, భాగస్వామ్యాన్ని ప్రోత్సహిం




చాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో 65వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1992 సంవత్సరంలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్స్ (యుఎన్ఓ) తీర్మానం మేరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 3 వ తేదిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు..ఈ ఏడాది "సమగ్రమైన స్థిరమైన భవిష్యత్తు కోసం వైకల్యాలున్న వ్యక్తుల నాయకత్వాన్ని విస్తరించడం" అన్న థీమ్ తో ఈ వేడుకలు జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.. ప్రతిభను అంగవైకల్యం అడ్డుకోలేదని కలెక్టర్ తెలిపారు.ఈ విషయాన్ని ప్రపంచంలో ఎంతోమంది గొప్ప వ్యక్తులు నిరూపించారన్నారు.. హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్ అన్నారు. స్టీఫెన్ హాకింగ్ శరీర భాగాలు చాలా వరకు పని చేయవని, పూర్తిగా కుర్చీకి పరిమితమై ఉంటారన్నారు.. ప్రపంచంలో ఖగోళ శాస్త్రానికి సంబంధించి స్టీఫెన్ హాకింగ్ పరిశోధనలు ఇప్పటికీ చాలా మందికి గైడ్ గా ఉందన్నారు.. భారత దేశంలో సుధా చంద్రన్ కూడా ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నారని తెలిపారు.. అలాగే ఒలింపిక్స్ లో పాల్గొని ఎంతోమంది గోల్డ్, సిల్వర్ పథకాలను సాధించారని అటువంటి వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో విభిన్న ప్రతిభావంతుల నాయకత్వాన్ని బలపరచి సమాజ అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 31 వేల 69 మంది వికలాంగులకు నెలకు రూ. 6 వేల చొప్పున రూ.18.96 కోట్ల పెన్షన్ ను అందచేస్తున్నామని



కలెక్టర్ తెలిపారు..అదే విధంగా అవసరం ఉన్న వారికి ట్రై సైకిళ్లను, హియరింగ్ ఎయిడ్స్ తదితర పరికరాలను కూడా అందచేస్తున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం నగరంలో నిర్మిస్తున్న వసతి గృహం దాదాపుగా 80 శాతం పూర్తయిందని కలెక్టర్ తెలిపారు.. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 17 బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీలు గుర్తించడం జరిగిందని, ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సిఎస్ఆర్ కింద విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ల్యాప్ టాప్ లు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. అలాగే యుడిఐ కార్డులు త్వరితగతిన ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం కలెక్టరేట్ లో ర్యాంప్ లు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డిఎస్సీ కి సంబంధించి కోచింగ్ సెంటర్స్ తో మాట్లాడి ఉచితంగా కోచింగ్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ అన్ని జన్మలలో ఉత్తమ జన్మ మానవ జన్మ అని అన్నారు. 2016 సంవత్సరంలో 21 డిజేబులిటీస్ ఉన్న వారికి విద్య, ఉద్యోగం తదితర అంశాలపై హక్కులు కల్పిస్తూ చట్టం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు..చట్టాలను వినియోగించుకుని వారి హక్కులను పొందాలని సూచించారు.. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెలలో విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాలను సందర్శించి జిల్లా కలెక్టర్ సహకారంతో



వారికి అవసరమైన మౌలిక, వైద్య సదుపాయాల కల్పన కు కృషి చేస్తామన్నారు... జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణంలో శాశ్వత లోక్ అదాలత్ కార్యాలయం కూడా ఉందని, పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ లో లోపాలపై తమకు ఫిర్యాదులు చేస్తే, ఉచితంగా న్యాయ సేవలను అందిస్తామని తెలిపారు.ఏ సమస్య ఉన్నా లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఫిర్యాదు చేస్తే ఉచితంగా న్యాయ సేవలు అందజేయడం జరుగుతుందని వివరించారు.విభిన్న ప్రతిభావంతుల్లో ఉత్తమ సేవలు అందజేసిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శాలువా తో సత్కరించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఔట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలో గెలుపొందిన వారిని జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బహుమతులు ప్రధానం చేశారు.అంతకుముందు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమం చివరిలో కలెక్టర్ తో ఎం.ఈరన్న, జి.వెంకట స్వామి అనే విభిన్న ప్రతిభావంతులు సెల్ఫీ దిగారు. కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రయీస్ ఫాతిమా, డిఆర్డిఏ ఇంఛార్జి పిడి నాగ శివలీల, డిఎస్ఓ రాజా రఘువీర్, విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైకల్యం శరీరానికె, మనసుకు కాదు అన్ని రంగాలలో

# అభివృద్ధి చెందాలి: ఎం ఈ ఓ

**గోపాలపురం డిసెంబర్ 03 సూర్య న్యూస్:** అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు లేదని, ఒక మరుగుజ్జు అమ్మాయి ఐఏఎస్ చదివి జిల్లా కలెక్టర్గా సేవలందించడం అభినందనీయమని, ఉన్నత శ్రేణిలో అభివృద్ధి చెందాలని ఎంఈఓ జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక ప్రత్యేక పాఠశాల "భవిత సెంటర్" నందు "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ. సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వర రావులు మాట్లాడుతూ మండలంలో 186 మంది దివ్యాంగులు ఉన్నారని, ఎంతమంది దివ్యాంగులు ఉన్న వారికి సేవలు అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో ముందుకు వస్తున్నారని అన్నారు.వైఫల్యం వైకల్యం కాదని, తీర్చిదిద్దే వారికి సంకల్పం ఉంటే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో కూడా ప్రతిభను వెలికి తీయొచ్చు అన్నారు. సామాన్య బాలబాలికల కంటే దివ్యాంగులకు అనూహ్యమైన ప్రతిభాపాటవాలు ద్విగుణీకృతమై ఉంటాయని, వాటిని వెలికి తీయ వలసిన బాధ్యత మన అందరిదీ అని తెలిపారు. వికలాంగులను చూసి అపహాస్యం చేసే వారే నిజమైన వికలాంగులని, ప్రస్తుత కాలంలో దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుంటున్నారని, వీరు శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ, మానసికంగా బలవంతులు అని, నేడు విద్యా, వైద్య, సాంకేతిక రంగాలలో అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వైకల్యం అనేది ఒక సంఘటన మాత్రమే కాని సమస్య కాదని, అంటువ్యాధి అంతకన్నా కాదు. అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.సమగ్ర శిక్షణ , వివిధ సేవలు, వైద్య%శీ%, ఉపకరణాల నిర్ధారణ, దివ్యాంగుల విద్యాభివృద్ధికి డిజిటల్, విద్యా ప్రశస్త యాప్ ద్వారా ప్రత్యేక అవసరాల దృష్ట్యా వివరాల నమోదు, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో రాయితీలు, మినహాయింపులు, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 300 రూపాయలు చెప్పిన వారి ఖాతాలో పది నెలలకు 3000 రూపాయలు జమ చేస్తారని, రవాణా భత్యం కూడా ఇస్తున్నారు. దివ్యాంగ బాలబాలికలకు నెలవారి భత్యం,ఇంటి వద్దనే విద్య అందిస్తున్నారు. తేలికపాటి శాస్త్ర చికిత్సలు, ఫిజియోథెరపీ, స్పీక్ తెరఫీ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలలో 'సహిత విద్య'. ఉచితంగా ఉపకరణాలు అందిస్తున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులచే కేక్ కటింగ్ చేసి ఎంఈఓ శ్రీనివాసరావు విద్యార్థులకు తినిపించారు. వివిధ పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు దాత మానవతవాది మద్దిపాటి గంగరాజు ఆర్థిక సహకారంతో "వాటర్ బాటిల్స్"అందించారు. దివ్యాంగులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ తిగిరిపల్లి రాజేష్, దొడ్డిగర్ల రమణ, కౌలూరి సునీత, కే. వీరభద్రం, ఉపాధ్యాయులు మల్లిపూడి. హితవచని, హేదయతుల్లా, అమలాపురపు వెంకటేశులు, సిఆర్పి కొయ్య నాగరాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### వేలిముద్రల ఆధారంగా 48 గంటల్లో దొంగను పట్టుకున్న

# నందిగామ పోలీసులు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో నవంబర్ 30వ తారీకు రుద్రవరం గ్రామంలో పట్టపగలే ఇంటి తాళం పగలగొట్టి బంగారం




డబ్బు దోచుకెళ్లిన దొంగతనం జరిగిందని ఫిర్యాదు అందిన వెంటనే ఏసీపీ తిలక్ ఆదేశాల మేరకు సిఐవైవి ఎల్ నాయుడు స్పెషల్ టీం ఏర్పాటు చేసి 48 గంటల్లో దొంగను పట్టుకొని బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు ఏసిపి ఏబీజీ తిలక్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 30వ తారీకు రుద్రవరం గ్రామంలో దొంగతనం జరిగిందని 30 వ తేదిన మధ్యహ్నం సుమారు 12.30 గంటల సమయంలో నందిగామ రుద్రవరం గ్రామానికి చెందిన పసుపులేటి లక్ష్మి నందిగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందితను ఇంటిలో లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళం పగుల కొట్టి ఇంటిలో లోకి ప్రవేశించి ఇనుప బీరువా ను పగుల కొట్టి దానిలో లాకర్ లో ఉన్న కొంత డబ్బులను, బంగారపు వస్తువులను తీసుకోని వెళ్లాడు అని ఫిర్యాదు మేరకు సీఐ వైవి ఎల్ నాయుడు ఎస్సై అభిమన్యుతో స్పెషల్ టీం ఏర్పాటు చేసి 48 గంటల్లో దొంగను పట్టుకొని బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించి వేలిముద్రల ఆధారంగా దొంగను పట్టుకున్నామని ఇతను గతంలో కూడా కొన్ని దొంగతనాలు చేశాడని ఏసిపి తెలిపారు దొంగతనం చేసిన వ్యక్తి చింతల గోపాల రావు తండ్రి లేటు కృష్ణ, వయసు 30 సంవత్సరములు కులము వడ్డెర పోలంపల్లి గ్రామం వత్సవాయి మండలం, %చీ=% జిల్లా. ప్రస్తుతము: కోదాడ టౌన్ తెలంగాణా రాష్ట్రం నివసిస్తున్నాడు ముద్దాయి వద్ద నుండి ఒక బంగారపు నానుత్రాడు షుమారు 16 గ్రాములు ఒక చిన్న ఉంగరము షుమారు 2 గ్రాములు,38,500/ నగదును సిజ్ చేయడం చేసామని ఏసిపి తెలిపారు.

# విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుద్దాం :రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం డిసెంబర్ 03 సూర్య న్యూస్** మంత్రాలయం మండలంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల)దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ముందుగా దివ్యాంగులకు ఆట పోటీలు నిర్వహించి అందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం మన వంతు కృషి చేసి వారికి అండగా నిలవాలని అధికారులకు ప్రజలకు తెలియజేసారు.ఆ తర్వాత వారి కోసం ఏర్పాటు చేసిన భోజనాన్ని రాఘవేంద్ర రెడ్డి దివ్యంగులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఎస్ ఐ పరమేష్ నాయక్, మండల నాయకులు అశోక్



రెడ్డి, వరదరాజులు, రాఘవేంద్ర ఆర్కే,ఎంపిటిసి వెంకటేశులు , డీసీ తిమ్మప్ప,శివ,మేకల నరసింహులు కల్లుదేవకుంట మాజీ ఎంపీటీసీ రాఘప్ప మరియు టిడిపి నాయకులు



కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మెరుగైన వైద్య సేవలు అందించండి

**వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి-జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి**

**కోర్ సంస్థ సేవలు బేషుగ్గా ఉన్నాయంటూ పలువురు కితాబు**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 03 సూర్య న్యూస్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కుష్టు ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎర్రావారిపాలెం,భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయన ఆశా దినోత్సవము సందర్భముగా సందర్శించారు . ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాల పై అవగాహన కల్పించారు.గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించాలని తెలిపారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు,పొడలు లావుగా మారిన నొప్పితో కూడిన నరాలు,బొడిపెలు నొప్పిలేని పుండ్లు,చెవి తమ్మెలు మందంగా మారి ఉండడం ముఖంపై నూనె రాసినట్లు జిడ్డుగా నిగనిగలాడే చర్మం ఉన్నట్లయితే కుష్ఠు వ్యాధి లక్షణాలుగా అనుమానించాలన్నారు. వ్యాధినిర్ధారణపరీక్షలుచేయించుకోవాలన్నారు .కుష్ఠువ్యాధిగా నిర్ధారణ జరిగితే ఖరీదైన మందులు మరియు శస్త్ర చికిత్సలు ఉచితంగా అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.కుష్ఠు వ్యాధిగ్రస్థులకు ఉచితంగా ఎంసీఆర్ చెప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రెండు వారాలకు మించి దగ్గు, గళ్ళ పడడం ఆకలి లేక పోవడం బరువు తగ్గడం వంటి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారికి గళ్ళ పరీక్షలు చేయించి,డాట్స్ చికిత్స ప్రారంభించాలన్నారు అలాగే క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం అందించే నగదు ఇతర సదుపాయాల గురించి ప్రజలకు తెలియ జేయాలని తెలిపారు. ప్రజలకు ఎయిడ్స్, టిబి, వంటి వ్యాధులు పై ప్రజలకు విస్తృత అవగాహనలు కల్పిస్తుండడంతోకోర్ సంస్థ అందిస్తున్న సేవలు బేషుగ్గా ఉన్నాయని పలువురు వైద్య సిబ్బంది కితాబునిచ్చి కోర్ ప్రతినిధి తులసిని వైద్యులు లీనాకుమారి అభినందించారు ఈ కార్యక్రమంలో ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమముల పై సమీక్షలు నిర్వహించారు. అలాగే రికార్డులు పరిశీలించారు. కార్యక్రమం లో పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ హేమంత్ రెడ్డి ఫిజియో థెరపిస్ట్ వెంకట రమణ, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, పిహెచ్సి సూపర్ వైజరీ సిబ్బంది, దేవానంద్ సూపర్ వైజర్, ఇతర సిబ్బంది, ఎమ్ఎల్ హెచ్పి లు, ఏఎన్ ఎమ్ లు ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల
# దినోత్సవ వేడుకలు

**రుద్రవరం డిసెంబర్ 03 సూర్య న్యూస్** స్థానిక భవిత కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ వేడుకలు మండల విద్యాధికారి ఆర్.కోటయ్య అధ్యక్షతన





దివ్యాంగ విద్యార్థులచే కేకు కటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆర్ కోటయ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా మరియు పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు కల్పించుచున్నది, అలాగే దివ్యాంగ పిల్లల విద్యాభివృద్ధి కొరకు భవిత కేంద్రాల నిర్వహణ, ఫిజియోథెరపీ క్యాంపుల నిర్వహణ, తీవ్ర అతి తీవ్ర వైకల్యం గల విద్యార్థుల కొరకు ఇంటి వద్ద విద్యా కార్యక్రమం అలాగే వీరికి రవాణా భత్యము, ఎస్కార్ట్ భత్యము ?:3000/ హెూం బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్స్, అలాగే దివ్యాంగ బాలికల కొరకు అదనంగా స్టైఫెండ్ అలవెన్స్,?:2000/- ఏడాదికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.వి సుబ్బరాయుడు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులకు 10 వ తరగతి లో మార్కుల రాయితీ కలదు అలాగే వీరికి సత్వర ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అన్నారు. కావున ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలు రాయితీలు దివ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలమూరు ప్రత్యేక పాఠశాల సహాయకులు జి సుల్తానా రజియా మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి కొరకు ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం చేయడం జరిగిందన్నారు. కనుక దివ్యాంగ విద్యార్థులు ఎవరు కూడా విద్యకు దూరంగా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. భవిత కేంద్రం రుద్రవరం నందు పనిచేసే సహిత విద్య ఉపాధ్యాయులు ఎస్ ఖాదర్ బాష మరియు జి వెంకట కొండయ్య మాట్లాడుతూ బధిర పిల్లల కొరకు మరియు బుద్ధిమాంద్య విద్యార్థులకు భవిత కేంద్రం నందు ప్రత్యేక శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు. అందరూ వక్తల సందేశంల అనంతరం గత రెండు రోజులుగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఆర్ కోటయ్య మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవి సుబ్బరాయుడు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సహిత విద్య ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది జె.విజయ కుమార్ టీ.వి సుబ్బరాయుడు మండలంలోని దివ్యాంగ పిల్లలు మరియు దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న అంతర్జాతీయ
# దివ్యాంగుల దినోత్సవం

**సమాజంలో ఏదైనా సాధించాలంటే వికలాంగ తత్వం అడ్డురాదు**

**: వివేకానంద హై స్కూల్ హెడ్ మిస్ శైలజ**

**యాడికి డిసెంబర్ 03 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని తెలుగుదేశం కాలనీలో ఉన్న నెంబర్ ఫోర్ స్కూల్ ఆవరణం లోని భవిత సెంటర్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల






దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కోన రోడ్డు లోని శ్రీ వివేకానంద హై స్కూల్ యాజమాన్యం వారు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులలో ఉత్సాహం నింపడం జరిగింది. శ్రీ వివేకానంద హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ అయిన శైలజ దివ్యాంగుల గురించి మాట్లాడుతూ ఈ సమాజంలో ఏదైనా సాధించాలంటే వికలాంగత్వం అడ్డు రాదని చెప్పారు. ఒక భారతీయ పర్వతారోహకురాలు మరియు క్రీడాకారిణి అయినా అరుణిమా సిన్హ గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఆమెకు ఒక కాలు విరిగినప్పటికీ నిరుత్సాహ పడకుండా ఖండంలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించడం అక్కడ జాతీయ జెండాను ఎగరవేయడం ఆమె లక్ష్యం అని, ఇప్పటికి ఆరు శిఖరాలను సాధించిందని, ఇలా వికలాంగులు సాధించిన విజయాలను గురించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాశప్ప నెంబర్ ఫోర్ స్కూల్ యాజమాన్యం మరియు వికలాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరి పంటలో గ్రామ విత్తన పథకం పై శిక్షణ కార్యక్రమం

**హొలగుంద డిసెంబర్ 03 సూర్య న్యూస్:** వరి పంటలో రైతులకు మెలకువలను నేర్పించడం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ విత్తన పథకంపై మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ రైతులకు మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మార్లమడికి, చిన్నహేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో ఆయన రైతులకు విత్తనం నుండి పంట కోత వరకు రైతులకు మూడు రకాలుగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే రవి 2024 నుండి రైతులు వారు సాగుచేసిన సెనగ పంటకు ఎకరాకు రూ. 420 రూపాయలు, జొన్న పంటకు ఎకరాకు రూ.297 రూపాయలు, వరి పంటకు ఎకరాకు రూ.680 రూపాయలు, వేరుశనగ పంటకు రూ.480 రూపాయలు, మరియు ఇతర పంటల కు సైతం ప్రీమియం చెల్లించి ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లో భాగంగా




ఇన్సూరెన్స్ ను కలిగి ఉండాలని సూచించారు. ఇన్సూరెన్స్ కట్టేందుకు ఈనెల 31వ తేదీ వరకు గడువు ఉంటుందని తెలిపారు. పాడిపంటలు తదితర వాటిపై రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకులే ప్రీమియంను చెల్లిస్తాయని, అయితే పై సూచించిన వాటికి మాత్రం రైతులు సిఎస్సి సెంటర్లను సంప్రదించి ఇన్సూరెన్స్ ప్రీమియం లను సకాలంలో చెల్లించి తమ పంటలకు బీమాను కలిగి ఉండాలని సలహా ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ తాము సాగుచేసిన పంటలను ఈ క్రాప్ చేయించి, ప్రభుత్వం అందించే పథకాలకు వారు కూడా లబ్ధిదారులుగా ఉండాలని మరిన్ని సలహాలు సూచనల కోసం తమ కార్యాలయంలో ఉన్న సిబ్బందితో సంప్రదింపులు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది విరుపాక్షి ఎంఏఓ అనిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న...
# ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు




**కొవ్వూరు డిసెంబర్ 03 సూర్య న్యూస్ :** క్రీస్తు సందేశం నేటి తరానికి అవసరమని మరియు ఆచరణీయమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం కొవ్వూరులో ఉన్న లిటరరీ క్లబ్ నందు నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు టుమెన్ కమిటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి , కంఠమణి రామకృష్ణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# ప్రపంచ వికలాంగులదినోత్సవ వేడుకలు

**దేవరపల్లి డిసెంబర్ 03 సూర్య న్యూస్** ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా శ్రీమతి లగడపాటి రామ లక్ష్మమ్మ రామానాయుడు దివ్యంగుల ఆశ్రమం మరియు





వృద్ధాశ్రమం నందు ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగినవి ఈ వేడుకలు నందు తోటి దివ్యాంగులైన కండెల్లి శ్రీను, పాక పోసియ్య ఈ పణి కుమార్, సిహెచ్ వెంకట్రావు, జి శ్రీను వీరందరూ దివ్యాంగులైనను సాటి దివ్యంగులకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఆశ్రమానికి వచ్చి దివ్యంగుల మధ్య కేక్ కట్ చేసి దివ్యాంగులకు పళ్ళు అందజేసినారు.ఆశ్రమ వ్యవస్థాపక చైర్మన్ కాగిత భాస్కరరావును ఘనంగా శాలువాతో సత్కరించినారు.తోటి దివ్యాంగులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదు అందరూ పట్టుదలతో సకలంగుల కంటే ముందు ఉండేటట్లు పట్టుదలగా జీవించాలని తెలియజేసి నారు అందరికీ తాగితే భాస్కరరావు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు.

# రైతులు ప్రీమియం సకాలంలో చెల్లించండి

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : జిల్లా వ్యవసాయ శాఖ జెడి పద్మావతి**

**కృష్ణా బ్యూరో మచిలీపట్నం డిసెంబర్ 03 సూర్య న్యూస్** రైతులు సకాలంలో ప్రీమియం చెల్లించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్



డైరెక్టర్ పద్మావతి అన్నారు కృష్ణాజిల్లా గుడివాడ బేతవోలు రైతు సేవ కేంద్ర లో నందివాడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది. కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి సమస్యలను అడిగి తెలుసుకుని రైతులు పలు సంస్థలను జెడి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు పలు సూచనలు సలహాలు అందించారు.ప్రతి ఒక్క రైతు ప్రీమియం సకాలంలో చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గండవరంలో పొలం పిలుస్తుంది

**కొడవలూరు డిసెంబర్0 3 సూర్య న్యూస్** కొడవలూరు మండలంలోని గండవరం గౌతమ్ నగర్ పంచాయతీలో మంగళవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత మునిగిన హెూలీ పొలాల నుండి నీటిని వెంటనే తీసివేయాలని రైతులకు సూచించారు. వరి నాటిన ఏడు నుంచి పది రోజుల్లోపు ఆకు ముడత




తెగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు క్లోరో పైరి ఫా స్ 400 మిల్లి గ్రాములు 200 లీటర్ నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఆకుముడత తెగులు కుదిరితే ఎక్కువగా ఉన్న యెడల ఫ్లూ బెండమైట్ 40 మిల్లి లీటర్లు లేదా కార్ట్ హైడ్రోక్లోరైడ్ 400 మిల్లీమీటర్లు 2 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకి పిచికారి చేసుకోవాలని చెప్పారు. కార్బన్డిజం రెండు గ్రాములు ఒక లెటర్ నిటికీ కలిపి పిచికారీ చేసుకొని తెలియజేశారు. పశు సంవర్ధక శాఖ నుంచి దీర్ఘకాల పశుగ్రాస విత్తనాల పెంపకం ప్రస్తుతం స్పెన్స్ జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ సర్పంచి సునీల్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి వెంకటేశ్వర్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కె శ్రావ్య, టి కవిత తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి

**తాళ్లపూడి డిసెంబర్ 03 సూర్య న్యూస్ :** మండలంలోని అన్నదేవరపేట గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ బీసీ నాయకుడు మన్యం ప్రసాదు అనే వ్యక్తి గుండెపోటుతో ఆదివారం మరణించడంతో సోమవారం కొవ్వూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి తలారి వెంకట్రావు పరామర్శించి మన్యం




ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేశాడు ఈ సందర్భంగా మన్యం ప్రసాదు గుండెపోటు తో మరణించడంతో ప్రసాద్ కుటుంబానికి సానుభూతి తెలిపారు ఈ సంఘటనతో అన్నదేవరపేట గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి 100 కుటుంబాలు చేరిక

**ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 03 సూర్య న్యూస్** మండలంలోని సిద్దరాంపురం గ్రామంలో నందు వైసిపి పార్టీ నుంచి దాదాపు 100 కుటుంబాలు టిడిపి పార్టీలోకి చేరిక అదేవిధంగా నగరంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు సాధనంగా కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి , టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉందని తమ అధినేత చంద్రబాబు నాయుడు చేస్తున్నాం పరిపాలనని చూసి వైసిపి నుంచి టిడిపిలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింగనమల టిడిపి టూ మెన్ కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి రామలింగారెడ్డి, మండల కన్వీనర్ అశోక్ కుమార్, శ్రీరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు కు పంటల భీమా తప్పనిసరి

**గోపాలపురం డిసెంబర్0 3 సూర్య న్యూస్:** వాతావరణ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడల కారణంగా ఏదేని పంటకు దిగుబడి నష్టం జరిగినప్పుడు రైతును ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం సగ్గొండ, గంగోలు గ్రామాలలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో వరి మరియు మొక్కజొన్న పంటలు సాగు చేసే రైతులు పంటల భీమా కింద ప్రీమియమును వరి పంటకు అయితే డిసెంబర్ 31వ తేదీ లోపు, మొక్కజొన్న సాగు చేసే రైతులు డిసెంబర్ 15వ తేదీ లోపల సమీపంలోని మీసేవ కేంద్రాలలో తగిన ప్రీమియంను చెల్లించాలని దీని కొరకు రైతు వారి భూమికి సంబంధించిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్ మరియు సంబంధిత రైతు సేవ కేంద్రం నుండి పంట వేసినట్లుగా ధ్రువీకరణ పత్రము తీసుకొని సమీప మీసేవ కేంద్రంలో వరికి ఎకరాకు 630 రూపాయలు(భీమా 42000), మొక్కజొన్నకు 540 రూపాయలు(భీమా 36000) చొప్పున చెల్లించాలని తెలిపారు. పంట కోత ప్రయోగాల ద్వారా వాస్తవ దిగుబడి లెక్కించి హామీ దిగుబడి కన్నా తగ్గిన సందర్భంగా ఇన్సూరెన్స్ యూనిట్ పరిధిలోని రైతులందరికీ నష్ట శాపం లెక్కించి బీమా పరిహారం చెల్లించడం జరుగుతుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతు తీసుకుని పంట రుణంలో రెండు శాఖలను ప్రీమియం గా చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ పథకం కింద తూర్పుగోదావరి జిల్లాకు ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్



కంపెనీవారిని ఎంపిక చేసినట్లుగా తెలిపారు. మొక్కజొన్న విత్తన ఉత్పత్తి కోసం మండలంలో చాలా గ్రామాలలో చాలా కంపెనీలకు చెందిన విత్తనాలను రైతులు వేస్తున్నారని ఇలా సాగు చేసే రైతులు సంబంధిత కంపెనీ ప్రతినిధుల నుండి తప్పనిసరిగా అగ్రిమెంట్లు తీసుకోవాలని అంటే ఎకరాకు ఎన్ని టన్నులు దిగబడి వస్తుంది, టన్నుకు ఎంత అమౌంట్ ఇస్తారు అనేది అలాగే నిర్ణయత దిగుబడి రానప్పుడు ఎకరాకు సదరు కంపెనీ రైతుకు ఎంత చెల్లిస్తారు అనే వివరాలను పూర్తిగా నమోదు చేయించుకుని అగ్రిమెంట్ రూపంలో ప్రతి ఒక్క రైతు తీసుకోవాలని సూచన ఇచ్చారు. సంబంధిత ప్రతినిధులు ఇచ్చే పురుగుమందులు, విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రసీదులను కూడా రైతులు పేరున తీసుకోవాలని భవిష్యత్తులో ఏదైనా సమస్య వచ్చినప్పుడు వీటి ఆధారంగానే నష్టపరిహారము కానీ మరి ఏ ఇతర సమస్యలు ఉన్న పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని ప్రాథమికంగా గుర్తించి రైతులు సదర కంపెనీ వారి నుండి అగ్రిమెంట్లు, బిల్లులను విధిగా పొందాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇప్పటికే మన మండలంలో 60 శాతం వరి కోతలు పూర్తి అయ్యాయని మిగిలినటువంటి రైతులు కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి నాణ్యత ప్రమాణాలకు లోబడి ప్రభుత్వ రైతు సేవా కేంద్రాలకు విక్రయించాలని తద్వారా రైతు ధాన్యం విక్రయించిన 48 గంటల లోపు వారి ఖాతాకు నేరుగా డబ్బులు జమ అవుతున్నాయి కాబట్టి మధ్యవర్తులు క్రమయం లేకుండా రైతు నేరుగా ల కేంద్రాలకు వారి పంటను విక్రయించాలని ప్రభుత్వం రైతుల కోసం పెట్టినటువంటి విధివిధాలను పాటించాలని సూచించారు. రబీ సీజన్ కు సంబంధించి ఈ- పంట నమోదు ప్రారంభం అయి ఉన్నందున రైతులందరూ తప్పనిసరిగా మీరు వేసినటువంటి పంటలు వివరాలను పూర్తిగా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో తెలిపి నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ఏ రాజు ఎన్ ఐశ్వర్య మరియు రైతులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన
# పెద్ద హొతూరు బస్టాండు..

**నియోజకవర్గంలో జోరుగా సాగుతున్న కర్ణాటక మద్యం అమ్మకాలు..**

**గుడి బడి తేడా లేకుండా ప్రత్యక్షమవుతున్న కర్ణాటక టెట్రా ప్యాకెట్లు...**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లో కర్ణాటక అక్రమ మద్యం ప్యాకెట్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని పలువురు





స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా మందుబాబులు కర్ణాటక ప్యాకెట్లను విచ్చలవిడిగా ఎక్కడ బడితే అక్కడ తాగుతూ కర్నూలు జిల్లా ఆలూరు మండలం పెద్దహొత్తూరు జిల్లా పరిషత్ పాఠశాలకు ఆనుకొని ఉన్న బస్టాండ్ ను తమ అడ్డాగా మార్చుకొని విచ్చలవిడిగా తాగి కర్ణాటక టెట్రా ప్యాకెట్లను పార వేస్తుండటంతో ఆ బస్టాండ్ అంతా మద్యం ప్రియులకు ఆవాసంగా మారిందంటూ పలువురు ఆక్రోషం వెళ్ళగక్కుతున్నారు. అంతేకాకుండా బస్టాండ్ అంతా మందు బాబుల ఖాళీ సీసాలు ,టెట్రా ప్యాకెట్లు, వారు తిని పడవేసిన ఆహార పదార్థాల వ్యర్థాలతో అపరిశుభ్ర వాతావరణ కి తోడుగా దుర్వాసనలు వెదజల్లుతుండటంతో , మద్యం ప్రియుల ఆగడాలను పట్టించుకునే వారు ఎవరంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం మాత్రం బెల్టు షాపులు అక్రమ మద్యం నిర్వహించే వారిపై ఒకవైపు ఉక్కు పాదం మోపాలని ఆదేశాలు జారీ చేస్తుంటే, నియోజకవర్గంలో మాత్రం దీనికి విరుద్ధంగా ఎక్కడపడితే అక్కడ గుడి బడి తేడా లేకుండా విచ్చలవిడిగా అందులోనూ కర్ణాటక టెట్రా ప్యాకెట్లు దర్శనం ఇవ్వటం చూస్తుంటే అధికారులకు ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉందో ఇట్టే అర్థమవుతోందని స్థానికులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో విచ్చలవిడిగా దొరికే కర్ణాటక అక్రమ మద్యం ప్యాకెట్లను అరికట్టేందుకు పోలీసులు పట్టిష్ట చర్యలు తీసుకొని మందుబాబుల ఆగడాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. మరి ఇప్పుడైనా అధికారులు చర్యలు తీసుకుంటారా... లేదా అన్నది వేచి చూడాలి మరి...

# సభ్యత్వ నమోదు ను వేగవంతం చేయాలి

**ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 03 సూర్య న్యూస్:** టీడిపి అధినేత నారా చంద్రబాబు ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు ను వేగవంతం చేసి కర్నూలు జిల్లా ఆలూరు



నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపుదామని అలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కోరారు. మంగళవారం ఆలూరు టిడిపి కార్యాలయంలో సభ్యత్వ నమోదు పై మండలాల వారిగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏ ఒక్క టీడీపీ కార్యకర్త మిస్ కాకుండా సభ్యత్వం చేయించాలన్నారు.టిడిపి అధిష్టానం సభ్యత్వ నమోదు చేయించుకుంటే కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతంచేయాలని సూచించారు.అలాగే సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధం కావాలని కోరారు.. సమావేశంలో టిడిపి నాయకులు రామ్ నాథ్ యాదవ్, కిష్టప్ప, తిమ్మయ్య, సుధాకర్, హరీ రెడ్డి పాల్గొన్నారు.

## దివ్యంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలి

**కర్నూలు బ్యూరో డిసెంబర్0 3 సూర్య న్యూస్:** దివ్యాగులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆలూరు జడ్పీ బాలికల



ఉన్నత పాఠశాల హెచ్ ఎం.సుజాత సూచించారు.మంగళవారం స్థానిక భవిత భవన్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యంగుల ను ఎవ్వరూ అవమానించ కూడదన్నారు. ప్రభుత్వం దివ్యంగులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.అనంతరం దృష్టి లోపం విద్యార్థి నిలకు పుస్తకాలు అందించారు.అలాగే వివిధ ఆటల పోటీలో గెలుపొందిన దివ్యాంగుల కు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమం లో ఉర్దూ స్కూల్ హెచ్ ఎం సావిత్రి, ఉపాద్యాయులు రంగస్వామి, స్పెషల్ ఎడ్యుకేటర్ తనూజ, రిటైర్డ్ ఉపాద్యాయుడు గోవిందప్ప,భవిత కేంద్రం ఉపాద్యాయులు రాందాస్ అరుణ జ్యోతి పాల్గొన్నారు.

## ఫుట్బాల్ క్రీడాకారులకు టీ షర్టు అందించిన ఎస్. ఆర్. దంపతులు


**పత్తికొండ డిసెంబర్ 03సూర్య న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులకు ఈ నెలలో జరగబోయే యూనివర్సిటీ లెవెల్ ఫుట్ బాల్ పోటీలకు వెళ్తున్న



సందర్భముగా కేడీసీసీ బ్యాంక్ మాజీ జిల్లా వైస్ చైర్మన్ శ్రీ ఎస్ రామచంద్ర రెడ్డి, పత్తికొండ మాజీ మండల అధ్యక్షురాలు శ్రీమతి ఎస్ నాగరత్నమ్మ, దంపతులు విద్యార్థులకు టీ షర్ట్స్ స్పాన్సర్ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడాకారులుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న విద్యార్థులు క్రీడ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగరీత్యా పర్సెంటేజీ మార్కులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మునేటికల్లు, డిగ్రీ కళాశాల విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన
# రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరు ప్రశాంతి

**రాజమహేంద్రవరం (రూరల్) డిసెంబర్ 03 సూర్య న్యూస్:** తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టరు పి ప్రశాంతి అక్కడ రికార్డుల నిర్వహణ, డేటా ఎంట్రీ



నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి ఇటీవల గ్రామ రెవెన్యూ సదస్సుల సందర్భంగా వొచ్చిన ఆర్జీల పరిష్కార స్థాయి ను అడిగి తెలుసుకున్నారు. ఆర్ వో ఆర్ నిమిత్తం వొచ్చిన అర్జీలను నూరుశాతం డేటా ఎంట్రీ చేసినట్లు తహసిల్దార్ వివరించారు. రీ ఓపెన్ పీ జి ఆర్ ఎస్ అర్జీలను జవాబుదారీతనం కలిగి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ కు సంబందించని అర్జీలను సంభందిత శాఖలకు పంపాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ స్థాయి కి చెందిన డేటా ఎంట్రీ నమోదు వ్యక్తిగతంగా పర్యవేక్షణా చెయ్యడం తప్పని సరి అని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ పై పూర్తి ఆధారపడకుండా తహసిల్దార్ తనిఖీ చేయాలన్నారు. నీటి తీరువ విధింపు మండల పరిధిలో డెల్టా గ్రామాలు, మెట్ట గ్రామాల వివరాలు, డేటా ఎంట్రీ ప్రక్రియ తదితర అంశాల ప్రగతి వివరాలను, డేటా ఎంట్రీ వివరాల నమోదు కు పట్టే సమయం తదితర వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ తనిఖీ సందర్భంలో రూరల్ తహసిల్దార్ పి వి ఎస్ కుమార్, డిప్యూటి తహశీల్దార్లు, సర్వేయర్ లు పాల్గొన్నారు.

# వేమగిరి బుర్రిలంక ఇసుక రీచ్ లో అడ్డు అదుపు లేకుండా అక్రమ వసూళ్ళు..!

**సాగిస్తున్న దందా రాయుళ్ళ...కడియపులంక ,వేమగిరి గ్రామస్తుల టన్ను ఇసుక కు 400/-రూపాయలు వసూళ్లు చేయడంపై ఆగ్రహం వ్యక్తం**

**రాజమహేంద్రవరం (రూరల్) డిసెంబర్ 03 సూర్య న్యూస్:** -వేమగిరి బుర్రిలంక ఇసుక రీచ్ లో అడ్డు అదుపు లేకుండా అక్రమ వసూళ్ళు సాగిస్తున్న దందా రాయుళ్ళ పై జనసైనికులు ఉక్కు పిడికిలి బిగిస్తున్నారు. జనసేన నాయకులు కోలా శ్రీనివాస్ నివాసం వద్ద నేటి సాయంత్రం వేమగిరిలో జనసైనికులు సమావేశం అయ్యారు. ఈ దందాను అడ్డుకోవాలని నిర్ణయించుకున్నారు. రీచ్ ఉన్న కడియపులంక.. వేమగిరి గ్రామస్తుల అవసరాలకు కూడా టన్ను ఇసుక కు 400 వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలానే ర్యాంపు వన్ కు అనుమతులు పొందిన కాంట్రాక్టర్ ర్యాంపు టు పై కూడా పెత్తనం చెలాయిస్తూ ట్రాక్టర్కు 500 చొప్పున బాట చార్జీలు పేరిట వసూలు



చేస్తున్నారని ఈ భారం వినియోగదారులపై పడుతుందని జనసైనికులు చెప్పుకొస్తున్నారు. రేపటి నుండి కాంట్రాక్టర్ దందాను అడ్డుకునే కార్యాచరణ రూపొందిస్తామని జనసైనికులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రకటించినా దందారాయుళ్ల చర్యల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరిలను కలిసి వినతి పత్రాలు సమర్పించాలని అలానే ర్యాంపును నిరంతరం పర్యవేక్షించాలని వారంతా భీష్మించారు.

## దివ్యాంగులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం
# చేసుకోవాలి- ఎం ఈ ఓ గోపీనాథ్



**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 03 సూర్య న్యూస్:** దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిన్నగొట్టిగల్లు మండల విద్యాశాఖ అధికారి గోపీనాథ్ అన్నారు. మంగళవారం ఎంఈఓ గోపినాథ్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ దివ్యాంగులకు స్పిచ్ థెరపితో పాటు ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ విద్యకు సంబందించిన ఉపకరణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఫిజియోథెరపీ డాక్టర్ దీపశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని కల్పించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ ఉపాధ్యాయులు వెంకటరమణ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరు లో వ్యభిచార గృహాలపై దాడి




**కొవ్వూరు డిసెంబర్ 03 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వు పట్టణంలో ఉన్న సత్యవతి నగర్లో సోమవారం సాయంత్రం వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు ఈ క్రమంలో సి ఐ విశ్వం వివరాల ప్రకారం నాగేశ్వరరావు అనే ఆటో డ్రైవర్ కొన్ని రోజుల క్రితం సత్యవతి నగర్లో ఇంటిని అద్దెకు తీసుకొని ఇద్దరు యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు ఈ క్రమంలో పోలీసులకు విషయం తెలవడంతో సి ఐ దాడులను నిర్వహించి ఇద్దరు యువతులను మరియు ముగ్గురు విటులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ స్పష్టం చేశారు .

## తెలుగుదేశం పార్టీ నాయకులందరూ...
# సభ్యత్వ కార్యక్రమాల్లో పాల్గొనాలి

**మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు**



**యాడికి డిసెంబర్ 03 సూర్య న్యూస్** మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం మొదలై నెల గడుస్తున్నా స్థానిక గ్రామ, మండల స్థాయి నాయకులు తమ వార్డులలో సభ్యత్వం చేయకుండా అలసత్వం వహిస్తున్నారని తెలుగుదేశం మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలిపారు.ప్రతి నాయకుడు రోజూ కనీసం 20 మందిని టిడిపి సభ్యత్వాలు చేర్పించాలని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశించారని కన్వీనర్ తెలిపారు.టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదాయం పొందుతున్న స్టోర్ డీలర్లు, ముఖ్య నాయకులు పార్టీ కార్యక్రమాలు విస్మరించారని ఇప్పటి నుండైనా ప్రతి నాయకుడు తమ పరిధిలో సభ్యత్వాలు ప్రతిరోజు తప్పనిసరిగా చేపించాలని మండల కన్వీనర్ రుద్రమ నాయుడు తెలిపారు.

## నలకదొడ్డి గ్రామంలో స్మశాన వాటికకు స్థలము కేటాయించండి

**నలకదొడ్డి గ్రామస్తులు తాసిల్దార్ కు వినతి**

**పత్తికొండ డిసెంబర్ 03సూర్య న్యూస్ :** పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామానికి చెందిన గ్రామస్తులు మంగళవారం తాసిల్దార్ రమేష్, ను కలిసి గ్రామంలో ప్రభుత్వ



పరిధిలో ఉన్న స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయించాలని విన్నవించుకున్నారు. దీనిపైన తాసిల్దార్ రమేష్, స్పందిస్తూ సమస్యాత్మకమైన స్థలం కాకుండా ఉంటే కచ్చితంగా స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు సామరస్యంగా ఉండి ఎటువంటి సమస్యనైనా గ్రామంలోనే పరిష్కరించుకుని అనంతరం అధికారుల చెంతకు విషయాన్ని తెలియపరచాలన్నారు. అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## నిడదవోలులో కొలువై భక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న
# శ్రీ కోట సత్తెమ్మ తిరునాళ్ళ

**మహోత్సవాలు ఈ నెల 15 నుండి ప్రారంభం**

**తిరునాళ్ళు అయిదు రోజుల పాటు ఈ ఉత్సవాలు: ఈవో సూర్య ప్రకాష్**

**తూర్పు గోదావరి/ నిడదవోలు డిసెంబర్ 03 సూర్య న్యూస్:** నిడదవోలులో కొలువై భక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న శ్రీ కోట సత్తెమ్మ తిరునాళ్ళ మహోత్సవాలు ఈ నెల 15





నుండి ప్రారంభం కానున్నాయని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి తెలిపారు. మంగళవారం ఈ ఉత్సవాలకు సంబంధించిన వివరాలను మీడియాకు ఈఓ తెలిపారు. ఈ నెల 15నుండి 19వ తేదీ చవితి వరకూ అయిదు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో సకల ఏర్పాట్లు చేస్తున్నట్టు ఈఓ తెలిపారు. ఈ తిరునాళ్ళకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరవుతున్నారని చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా పెద్ద ఎత్తున నిర్వహించే అమ్మవారి తిరునాళ్ళ సమయంలో అమ్మవారి దర్శనానికి పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండీ విశేష సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. ఈ సంవత్సరం మరింత ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ తెలిపారు. ప్రధానంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాద సమర్పణ, ఉచిత ప్రసాదం, వసతి సౌకర్యాలకు లోటు లేకుండా ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తామన్నారు. కోరిన కోర్కెలు తీర్చే జగజ్జననిగా కోట సత్తెమ్మను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారన్నారు. తిరునాళ్ళను పురస్కరించుకొని అమ్మవారికి సహస్ర నామార్చన, కుంకుమార్చన తదితర విశేష పూజలను పండితులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. అలాగే భజనలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఈఓ వివరించారు. అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలకు విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆలయ అభివృద్ధికి, నిత్యాన్నదాన పథకానికి విరివిగా విరాళాలు అందజేయాల్సిందిగా దేవస్థాన ఈఓ విజ్ఞప్తి చేశారు.

## చంద సత్రం కోదండ రామాలయం పున నిర్మాణం నిమిత్తం కోసం. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున
# లక్ష రూపాయలు విరాళం


**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 03 సూర్య న్యూస్:** స్థానిక 23వ డివిజన్ చంద సత్రం సమీపంలో కోదండ రామాలయం పున నిర్మాణం నిమిత్తం రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి




శ్రీనివాస్ (వాసు) తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున సహకారం అందించారు. ఆలయం పున నిర్మాణం కోసం రూ. 1,00,000 పైబడి నిర్మాణానికి అవసరమైన ఐరన్ ను ఆలయ కమిటీ వారికి మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తాము భాగస్వామ్యం కావడం అదృష్టంగా భవిస్తున్నామన్నారు. ఇది చాలా ప్రసిద్ధ చెందిన దేవాలయం అని అన్నారు. ఆలయ పున నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ యిన్నమూరి దీపు, మండవిల్లి శివ, స్థానిక టీడీపీ నాయకులు వెంకన్న, జయరామ్, సత్తిబాబు, స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే నవ జ్యోతి మహోత్సవం

**ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న తోగటవీర క్షత్రియులు**







**యాడికి డిసెంబర్ 03 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని సంత మార్కెట్ లో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా జ్యోతుల ఉత్సవాల పూజలు ప్రారంభించడం జరిగింది. ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం వచ్చే మంగళ మరియు బుధవారాలలో జ్యోతుల కార్యక్రమం ఘనంగా జరుగుతూ ఉంటుంది. మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించి జ్యోతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం మెయిన్ బజార్ లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద హోమగుండ తవ్వే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. సాయంత్రం చాగంటి అమ్మ వారిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తోగటవీర క్షత్రియులు, అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. జ్యోతుల కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలంకరణతో, పూలమాలలతో, మామిడి ఆకులతో అలంకరించడం జరిగింది. జ్యోతుల తయారు చేసే దేవర ఇంటి వద్ద నుంచి జ్యోతులు ఆనంద నృత్యంతో వెళ్లే ప్రధాన వీధులన్నీ విద్యుత్ దీపాల అలంకరణతో అలంకరించారు. జ్యోతుల ఉత్సవాలు బుధవారం తెల్లవారుజామున రెండున్నర గంటల కు దేవర ఇంటి నుంచి మొదలు పెడతామని నిర్వాహకులు తెలియజేశారు. మొత్తం తొమ్మిది జ్యోతులు కార్యక్రమం, హోమగుండ ప్రవేశం, ప్రధాన వీధుల గుండా జ్యోతులు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో, ఆనంద నృత్యంతో, గణములు చెప్పుకుంటూ సంత మార్కెట్లోని చౌడేశ్వరి ఆలయం వరకు వైభవంగా తీసుకువెళుతారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తొగటవీర క్షత్రియులు, చౌడేశ్వరి దేవి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుంది.